
నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం 1 ఏప్రిల్ 2023



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



నవ తెలంగాణ మెదక్ టౌన్

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెదక్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో శ్రీనివాస్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ 'ప్రభుత్వ సర్వే నంబరు 248/1 లో గల భూమిని 1992 లో 5 ఎకరాల భూమి హమాలీ కార్మికులకు ఇండ్లకు కేటాయించారు. అందులో 44 ఇండ్లు నిర్మించి ఇచ్చారు. 2006 సంవత్సరం లో 60 మందికి పట్టాలు మంజూరు చేశారు. పట్టాలు ఇచ్చిన వారికి పొజిషేన్ చూపాలి. పట్టాలు లేనివారికి జీవో నెంబర్ 58 ప్రకారం పట్టాలు ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు. పట్టాలున్న వారి గుడిసెలు ఆర్ఐ తొలగించడం దారుణమన్నారు. ఆర్ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్, కోశాధికారి నర్సమ్మ, నాయకులు నాగమణి, లచగౌడ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.


రైతు అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-తొగుట: రైతు అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి అన్నారు. శుక్రవారం కాన్గల్ పిఏసీఎస్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 2022-23 సంవత్సరంలో సొసైటీ పరిధిలో రూ.30 లక్షల 37 వేల కొత్త రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. వర్షాకాలంలో సొసైటీ పరిధిలో కాన్గల్, రాంపూర్, గుడి కందుల, పెద్ద మాసంపల్లి, లింగం పేట గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేశామని అన్నారు. 1197 మంది రైతుల నుంచి 46 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రూ. 9 కోట్ల 20లక్షల 77 వేల 56 డబ్బులు రైతు లకు చెల్లించినట్లు చెప్పారు. త్వరలో యాసంగి ధాన్యం కొనుగోలు చేపడతామని అన్నారు. కార్యక్రమం లో డైరెక్టర్లు ఎర్రన్నగారి శ్రీనివాస్ రెడ్డి, అల్వాల కృష్ణాగౌడ్, ఎన్నం మహిపాల్ రెడ్డి, లంబడి కిష్టు, పడిదం శ్రీనివాసరెడ్డి, జీడిపల్లి అంజయ్య, చింత మడక శ్రీధర్, లింగాల నరసవ్వ, పాతుకుల చిన్న ఎల్లయ్య,సీఈవో గంగారెడ్డి, సూపర్వైజర్ అశోక్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

త్రిపుల్‌ఆర్‌కు అడ్వాన్స్ పేర కొర్రీ

- భూసేకరణ ప్రక్రియకు ఆటంకం
- రాష్ట్రవాటా డబ్బులు ముందే ఇవ్వాలని షరతు
- పదే పదే రాష్ట్రానికి లేఖలు
- అడ్వాన్స్ ఇవ్వాలని ఎక్కడా లేదంటున్న రాష్ట్రం
- త్రిపుల్‌ఆర్‌కు మోకాలడ్డుతున్న కేంద్ర ప్రభుత్వం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

త్రిపుల్‌ఆర్ ప్రాజెక్టు రెండు దశల్లో నిర్మాణం చేయనున్నారు. ఉత్తర, దక్షిణ భాగాలుగా చేపట్టే ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం భారత్‌మాల పరియోజనలో భాగంగా త్రిపుల్‌ఆర్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఉత్తరభాగంలో సర్వేలు, భూసేకరణకు భూముల గుర్తింపు, అలైన్‌మెంట్ ప్రక్రియంతా పూర్తయ్యింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో రాయగిరి నుంచి జగదేవ్‌పూర్, నర్సాపూర్ మీదుగా సంగారెడ్డి నుంచి కంది వరకు ఇప్పటికే రైతుల నుంచి భూముల్ని సేకరించేందుకు సిద్ధం చేశారు. రైతులకు నష్టపరిహారం ఇచ్చి భూముల్ని తీసుకునేందుకు ఒప్పించారు. సదరన్ పార్ట్‌గా చౌటుప్పల్, ఇబ్రహీంపట్నం, చేవెళ్ల, శంకర్‌పల్లి మీదుగా సంగారెడ్డి జిల్లా కంది వరకు త్రిపుల్‌ఆర్ నిర్మాణం చేయాలి. ఈ రెండు వైపుల రోడ్డు నిర్మాణం భూసేకరణ పనులు కొనసాగుతుండగా కేంద్రం ఇటీవల కొన్ని కొర్రీలు పెట్టింది.

50 శాతం అడ్వాన్స్ రగడ

కేంద్రం చేపట్టిన త్రిపుల్‌ఆర్ ప్రాజెక్టు కోసం అవసరమైన భూముల్ని సేకరించాలి. భూ సేకరణకు అయ్యే ఖర్చులో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని సీఎం కేసీఆర్ అంగీకరించి" 2018లో కేంద్ర మంత్రి గడ్కరీకి లేఖరాసినట్లు హైవే అధికారులు చెబుతున్నారు. భారత్ మాల ఫేజ్-1లో చేర్చిన ఈ ప్రాజెక్టులో భూ సేకరణే కీలకమైన ఘట్టంగా ఉంది. ఉత్తరభాగంలో ఈ పనులు ప్రారంభించారు. భూసేకరణ కోసం రూ.5170 కోట్ల నిధులు అవసరమని గుర్తించారు. అందులో రాష్ట్ర ప్రభుత్వం సగం అనగా రూ.2948.43 కోట్ల ముందుగా చెల్లించాలని కేంద్రం కోరుతుంది. డబ్బులు చెల్లించాలంటూ ఎన్‌హెచ్‌ఎఐకు నిధుల్ని డిపాజిట్ చేయాలని ఆ సంస్థ చైర్మన్ సంతోష్‌కుమార్ రాష్ట్రానికి లేఖలు రాశారు. ముందస్తుగా డబ్బులు ఇవ్వకపోతే భూసేకరణ చేయడం కష్టం అన్నట్లుగా కేంద్రం వైఖరి కనిపిస్తుంది.

అడ్వాన్స్ ఇవ్వాల్సిన పనిలేదంటున్న రాష్ట్రం

జాతీయ ప్రాజెక్టుగా చేపట్టిన త్రిపుల్‌ఆర్ ప్రాజెక్టు కింద భూసేకరణ కోసం రాష్ట్రం వాటాను అడ్వాన్స్‌గా చెల్లించాల్సిన పనిలేదని రాష్ట్రం వాదిస్తుంది. ఈ మేరకు మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఇటీవల అసెంబ్లీలోనే ప్రకటించారు. నేషనల్ హైవేస్ చట్టం 1956 ప్రకారం భూసేకరణ కోసం మొత్తాన్ని ముందే చెల్లించాలని ఎక్కడా లేదని ఆయన గుర్తు చేశారు. కాలా(కాంపిటెంట్ అథారిటీ ఆఫ్ ల్యాండ్ అక్విజషన్) 3జీ అవార్డు అయినప్పుడు రాష్ట్రం వాటా చెల్లిస్తుందని రాష్ట్రం చెబుతోంది. కేంద్రం మాత్రం ముందే అడ్వాన్స్‌గా రాష్ట్రం వాటాను వసూలు చేయాలని చూస్తుంది. అలా ఇవ్వని పక్షంలో ఏవో కొర్రీలు చూపి ప్రాజెక్టును ముందుకు సాగనీయకుండా అడ్డుకునే కుట్ర కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తుందని రాష్ట్ర మంత్రులు పేర్కొంటున్నారు.

> రీజినల్ రింగ్ రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం అడ్వాన్స్ పేరిట కొర్రీలు పెడుతోంది. త్రిపుల్‌ఆర్ ప్రాజెక్టు ముందుకెళ్లే దశలో భూసేకరణకు ముందే రాష్ట్రం వాటా డబ్బుల్ని చెల్లించాలంటూ కేంద్రం వత్తిడి చేస్తోంది. ముందే రాష్ట్రం వాటా చెల్లించాలని చట్టంలో ఎక్కడా లేనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాస్తున్నారు. తెలంగాణలో త్రిపుల్‌ఆర్ ప్రాజెక్టు ముందుకెళ్లడం ఇష్టలేని కేంద్ర ప్రభుత్వం ఏదో షరతు విధించే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే త్రిపుల్‌ఆర్ భూ సేకరణ పనులు జరుగుతున్నాయి. కేంద్రం అడ్వాన్స్ జపం చేస్తున్న నెపంతో పనులకు బ్రేకులు వేయడం, లేక రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్‌నాం చేయడం కేంద్రం ఉద్దేశంగా కనిపిస్తోంది.

ప్రాజెక్టుపై ప్రభావం

త్రిపుల్‌ఆర్ ప్రాజెక్టు పనులు ముందుకు సాగుతున్న వేల కేంద్రం కొర్రీలు పెడుతుండడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అడ్వాన్స్‌గా డబ్బులు కట్టని ఎడల ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లకపోతే త్రిపుల్‌ఆర్ పనులు ఆగిపోయే అవకాశముందనే చర్చ నడుస్తుంది. త్రిపుల్‌ఆర్ ప్రాజెక్టు పూర్తయితే సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ మూడు జిల్లాలకు ఉపయోగపడుతుంది. ఈ ప్రాంతంలో రీజనల్ రింగ్‌రోడ్డు వస్తే పరిశ్రమల విస్తరణ పెరుగుతుంది. ఈ ప్రాంతంలో భూములకు విలువ వస్తుంది. కేంద్రం ఏలాంటి షరతులు విధించకుండా పనుల్ని కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా భూసేకరణ ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడితే త్రిపుల్‌ఆర్ కోసం భూముల ఇస్తామన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది.

జెడ్పీ నిధులతో బోరు

నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు వేలేటి రోజారాధా కృష్ణ శర్మ సహకారంతో చీకోడ్ పెద్దమ్మ దేవాలయానికి జడ్పీ నిధుల ద్వారా నూతన బోరు మంజూరయ్యిందని జెడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి చెప్పారు. శుక్రవారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని చీకోడ్ గ్రామంలో త్వరలో జరగబోయే పెద్దమ్మ పెద్దిరాజు కళ్యాణానికి గాను దేవాలయంలో నీటి కొరత సమస్య ఉందని ముదిరాజ్ సంఘం సభ్యులు చెప్పారన్నారు. మెదక్ ఎంపీ,జెడ్పి చైర్ పర్సన్ లకు తెల్పగా జడ్పీ నిధుల నుండి వెంటనే బోరును మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎంపీ,జడ్పీ చైర్ పర్సన్, జడ్పిటిసి రవీందర్‌రెడ్డి లకు ముదిరాజ్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ తౌడ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,బిఆర్ఎస్ దుబ్బాక మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్,సీనియర్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి, ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకుడు సంఘం ప్రభాకర్, పలువురున్నారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. పట్టణ 1వ వార్డులో వార్డు ఆఫీసు కార్యాలయంలో స్థానిక కౌన్సిలర్ రెడ్డి విజయేందర్ రెడ్డితో కలిసి రెండవ దఫా కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, కదుర్ల బాలయ్య, రామస్వామి , ప్రశాంత్, రంగయ్య పాల్గొన్నారు.

అభివృద్ధిలో గజ్వేల్ భేష్



నవతెలంగాణ జగదేవపూర్

అభివృద్ధిలో గజ్వేల్ నియోజకవర్గం ముందుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జగదేపూర్‌లో ఆయన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామ పంచాయతీ లకు రూ.87 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.3 లక్షలు చొప్పున మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

పంటల పరిశీలన

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని ఎర్రవల్లి, ఇప్పలగూడెం గ్రామాల లోని యాసంగిలో ప్రయోగాత్మకంగా వేసిన ప్రత్తి పొలాలను, ఆయిల్ పామ్ తోటలను జిల్లా వ్యవసాయ అధికారి కె.శివ ప్రసాద్,మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డితో కలసి శుక్రవారం సందర్శించారు. కార్యక్రమంలో రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

నవతెలంగాణ రాయపోల్

చిరుధాన్యాలుతో తీసుకోవడం వల్ల గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని రాయపోల్ జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ఐసిడిఎస్ సిడిపిఓ వెంకట రాజమ్మ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో చిరుధాన్యాల ఉపయోగంపై మండల స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషణ్ పక్వాడ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 2023 సంవత్సరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం జరిగింది అన్నారు. తహసిల్దార్ సహదేవ్, ఎంపీడీవో మునయ్య, ఇంచార్జ్ ఏవో నాగరాజు, ఐకెటిపి ఎపిఎం దుర్గాప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ డెబోరా రాణి, షబానా, రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

నవతెలంగాణ-నంగునూరు: పాఠశాల అభివృద్ధికి తన వంతుగా లక్ష రూపాయల సహాయం అందిస్తానని రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటి రైతు ఉపాధ్యక్షులు ఎడ్ల సోమరెడ్డి ప్రకటించారు. నంగునూరు మండలం గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహిం చారు. ప్రధానోపాధ్యాయులు పి. అశోక్, వైస్ ఎంపీపీ కర్ణకంటి రేణుక వేణు, రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు గౌడ్, గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మంగళారపు తిరుపతి మాట్లాడారు.

కక్షపూరితంగా రాహుల్‌పై వేటు

నవ తెలంగాణ - సిద్దిపేట

కక్ష సాధింపు చర్యలో భాగంగా రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశారని, అదానీ విషయాన్ని రాహుల్ గాంధీ పెద్ద ఎత్తున లేవనెత్తడం వల్లనే అనర్హత వేటు వేశారని మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాత్ సే జోడో యాత్రలో రాహుల్ గాంధీకి వచ్చిన ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి కుట్ర పన్నారని ఆయన తెలిపారు.

టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి

నవ తెలంగాణ-సిద్దిపేట

టీఎస్‌పీఎస్‌సీ బోర్డు రద్దు చేయాలని, చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని విధుల నుంచి తొలగించాలని, రద్దు చేసిన పరీక్షలు నిష్పక్షపాతంగా జరపాలని బీఎస్పీ జిల్లా ఇంచార్జి లింగంపల్లి యాదగిరి, జిల్లా అధ్యక్షులు మోహన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 36 లక్షల మంది నిరుద్యోగులకు న్యాయం చేయాలని మంత్రి క్యాంప్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన బీఎస్పీ జిల్లా కమిటి నాయకులు అంబేద్కర్ సర్కిల్ నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో సంగం ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్, కోశాధికారి రోమాల బాబు, గజ్వేల్ అసెంబ్లీ ఇంచార్జి కొండనోళ్ళ నరేష్, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గూడూరి కర్ణాకర్, ప్రధాన కార్యదర్శి మొండి కర్ణాకర్, మండల నాయకులు కనక ప్రసాద్ ,భూమగరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అదానీ, అంబానీలకు ఆస్తులను సంపాదించి పెడుతున్న మోడీ

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ నర్సాపూర్



పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న కార్యకర్తలను కంటిరెప్పలా చూసుకుంటామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం శివంపేట మండల పరిధిలోని దొంతి గ్రామ సమీపంలో ఉన్న జీవన్ దివ్య గార్డెన్ లో శివంపేట మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన ప్రభుత్వ సంక్షేమ పథకాలను రచ్చబండ ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. మేనిఫెస్టోలో లేని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. పేద ప్రజల ఆదాయాన్ని బిజెపి ప్రభుత్వం దోచుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నదాతల ఆదాయాన్ని పెంచడానికి చూస్తుంటే. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాత్రం అదాని, అంబానిలకు ఆదాయాన్ని దోచి పెడుతున్నారని తెలిపారు. 2014లో కాంగ్రెస్ పార్టీకి పట్టిన గతి 2024లో బిజెపి ప్రభుత్వానికి పడుతుందన్నారు. శివంపేట మండలంలో నెలకొన్న ధరణి భూ సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. పామ్ బండ, గోమారం, నవపేట్ గ్రామాలకు రీబీటీ రోడ్డు వేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చేశామన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు తప్ప వారు చేసింది ఏమీ లేదన్నారు. శివంపేట మండలంలో పటిష్టమైన అనుభవం ఉన్న నాయకులు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో యాభై ఐదు కోట్లతో గిరిజన తండాల్లో సిసి రోడ్లు వేయడం జరిగిందన్నారు. బీటీ రోడ్ల నిర్మాణానికి 85 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్లేశం, లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి ,మెదక్ జడ్పీ చైర్మన హేమలత శేఖర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ,ఎంపిపి కల్లూరి హరికృష్ణ,, జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్ ,ఆత్మ కమిటీ చైర్మన్ గౌరి వెంకట్ రెడ్డి ,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్ ,పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి ,మండల పరిషత్ వైస్ చైర్మన్ రమాకాంత్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని తాకట్టు పెడుతున్న నరేంద్ర మోడీ

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అండగా ఉంటూ దేశాన్ని తాకట్టు పెడుతున్నారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలు బ్యాంకులలో అప్పులు చేసి ఎగవేసినోళ్లకు, ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు చెల్లించని బడా బాబులకు భారత ప్రధాని నరేంద్ర మోడీ వంత పాడుతున్నారని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతునొక్కేస్తూ ప్రజాస్వామ్యాన్ని అభాసుపాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇటీవల బీజేపీ ప్రభుత్వం టోల్ టాక్స్, ఔషధాల ధరలను విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై అధిక భారం మోపిందన్నారు. బీజేపీ 9 ఏండ్ల పాలనలో మోడీ సర్కారు రూ.168 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. రాష్ట్ర అప్పులకు కేంద్ర ప్రభుత్వమే కారణమని విమర్శించారు. కేంద్రం ప్రభుత్వ విధానాల మూలంగా దేశంలో రాజకీయ వ్యవస్థ విచ్చలవిడిగా తయారైందన్నారు. అదాని, అంబానిల ఆస్తులు రెట్టింపయ్యాయని, పేదల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రధాని అయినప్పటి నుంచి మనుధర్మ శాస్త్రాన్ని అవలంబిస్తూ కుల మతాల్లో చిచ్చు రేపుతూ సెంటిమెంటుతో రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏప్రిల్ 14 నుంచి మే 15వ తేదీ వరకు పల్లె పల్లెకు సీపీఐ, ఇంటింటికి సిపిఐ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేష్, జాగీర్ సత్యనారాయణ, కనుకుట్ల శంకర్, అక్కన్నపెట .మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, గూడ పద్మ, జనగాం రాజు కుమార్, ననువాల ప్రతాప్ రెడ్డి,బొజ్జపూరి రాజు,బైరగొని సరోజన,బుడిద సదశివ తదితరులు పాల్గొన్నారు.

తెల్లకంకి, మెడ విరుపు తెగులుతో వరికి నష్టం

నవ తెలంగాణ-దుబ్బాక

వరి పంటకు తెల్లకంకి, మెడ విరుపు తెగులు సోకిందని, వీటితో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని మండల వ్యవసాయాధికారి ఎం.ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంతో పాటు మండలంలో పొలాలను సందర్శించి రైతులకు సలహాలు,సూచనలు చేయడం జరిగిందన్నారు. పీఎం కిసాన్ కు రైతులు తమ ఆధార్ కార్డు నంబర్ ను లింకు చేసుకోవాలన్నారు.చేసుకోలేని రైతులకు ఈ విడత పిఎం కిసాన్ డబ్బులు పడలేదన్నారు. ఈ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని ఏఓ కోరారు.

పటాన్‌చెరులోనే జిల్లా రిజిస్ట్రేషన్ల కార్యకలాపాలు

- ఫలించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కషి
- సబ్ రిజిస్ట్రార్, ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

నవతెలంగాణ-పటాన్‌చెరు



నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరులో సబ్ రిజిస్ట్రార్, ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీల్లో ఒకటైన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరమన్నారు.రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న పటాన్‌చెరు నియోజకవర్గంలో రోజురోజుకి రియల్ ఎస్టేట్ రంగం శరవేగంగా అభివద్ధి చెందుతున్న నేపథ్యంలో స్థానికంగా రిజిస్ట్రేషన్ కార్యాలయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చేదన్నారు. రోజుల తరబడి రిజిస్ట్రేషన్ కార్యాల యాల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉత్పన్నమయ్యేవని తెలిపారు. ఈ నేపథ్యంలోఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. నూతన భవనం అందుబాటులో వచ్చేవరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనే పటాన్‌చెరు సబ్ రిజిస్టార్ కార్యాలయం సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నూతన కార్యాల యం భవనాన్ని నెల రోజుల్లో సిద్ధం చేయనున్నట్టు తెలిపారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో పటాన్ చెరు, అమీ న్పూర్, రామచంద్రపురం మండలాలను చేరుస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది.సీఎం కేసీఆర్ సభలో ఇచ్చిన ప్రధాన హామీల్లో రెండు హామీలను పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సబ్ రిజిస్టార్ కార్యాలయం ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పటాన్‌చెరు, జిన్నారంలలో మున్సిఫ్ కోర్టుల ఏర్పాటుకు ప్రత్యేక కషి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే హెచ్ఎండిఏ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రజల నుండి విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలోనే ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ రవీంద్రరావు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు ఆడిట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ చిట్స్ సేవలు సైతం పటాన్ చెరు లోనే అందుబాటులో ఉంటాయన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్ చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, అమీన్పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజు, షేక్ హుస్సేన్, గోపాల్, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, పథ్విరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెలలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

జిల్లా కలెక్టర్ రాజర్ష షా

నవతెలంగాణ-మెదక్ రూరల్



రబీకి సంబంధించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి ఈ నెల 3వ వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందరూ పారదర్శకంగా పనిచేయాలన్నారు. ఇందుకు ముందస్తు ప్రణాళికతో సన్నద్ధం కావాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి ధాన్యం దిగుబడి, కేంద్రాల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ రబీలో 94 వేల హెక్టార్లలో రైతులు వరి సాగు చేస్తున్నారని, వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం మార్కెట్ కు 5 లక్షల 24 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశామున్నదని తెలిపారు. అందుకనుగుణంగా 413 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 290, ఐ.కెపి. ద్వారా 110, డిసిఎంఎస్ ద్వారా 8, రైతు ఉత్పత్తి సంస్థల ద్వారా 5 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రతి కేంద్రంలో షామియానా, మంచినీరు, శౌచాలయాల వంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎంత ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశముందో వ్యవసాయ విస్తరణాధికారుల ద్వారా నిర్ణీత నమూనాలో ఖచ్చితమైన సమాచారం సేకరించాలన్నారు. ఏ గ్రామం, ఏ కేంద్రానికి ధాన్యం ఎప్పుడు తేవాలో స్పష్టం చేస్తూ టోకెన్లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఏ -గ్రేడు ధాన్యం క్వింటాల్‌కు రూ.2060, సాధారణ రకం రూ.2040లకు మద్దతు ధర ప్రకటించిందన్నారు. ధాన్యం సేకరణకు కోటి 50 లక్షల గోనె సంచులు అవసరం కాగా 75 లక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీకి కొత్త వర్షన్ 8.0 నూతన ట్యాబ్‌లు కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, ప్యాడీక్లీనర్, తేమ కొలిచే యంత్రాలు, డిజిటల్ కాంటాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వెయ్యి లారీలు అందుబాటులో ఉంచుతూ రైస్ మిల్లులకు జియో ట్యాగింగ్ చేయాలని, లారీలను మానిటరింగ్ చేయాలని రవాణాధికారికి సూచించారు. సమావేశంలో డి.ఎస్.ఓ. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి ఆశాకుమారి, డి.సి.ఓ. కరుణ, అడిషనల్ పిడి భీమయ్య పాల్గొన్నారు.

సాంస్కృతిక విప్లవంతోనే సమసమాజ స్థాపన

ప్రజా యుద్ధ నౌక గద్దర్

నవ తెలంగాణ రాయపోల్





'పోరాడితేనే హక్కులను సాధించుకోగలం. సాంస్కృతిక విప్లవంతోనే సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. రాజ్యాంగం రాసిన చేతులతోనే రాజ్యాధికారం సాధించుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను మరిచింది' అని ప్రజాయుద్ధనౌక గద్దర్ పేర్కొన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, సీనియర్ జర్నలిస్ట్ శ్రీరాములు, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్‌లతో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితమే త్యాగాలతో కూడుకున్నదని, ఆయన జీవితం ఒక పోరాటమన్నారు. చదువు, సాంస్కృతిక విధానాలే మన భవిష్యత్తును నిర్దేశిస్తాయని పేర్కొన్నారు. పోరాడితేనే దళిత బహుజనుల హక్కులను సాధించుకోగలమన్నారు. గోదావరి, కృష్ణా జలాలు దొరలకే సొంతమయ్యాయని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుతో అమరవీరుల స్వప్నం సాకారం కాలేదన్నారు. సామాజిక తెలంగాణ కోసం మరో పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. బానిసలా బతకడం కంటే తిరుగుబాటు చేసి హక్కు సాధించుకోవడమే లక్ష్యంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పని చేయాలని సూచించారు. గద్దర్ పాడిన తెలంగాణ ఉద్యమ గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర సెక్రటరీ జనరల్ కరికే శ్రీనివాస్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాకం శ్రీరాములు, ఆల్ ఇండియా గ్రామీణ బ్యాంకుల ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ కే.డి రమేష్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి తుమ్మ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులి కల్పన, ఓయూ జేఏసీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు బందారు రాజు, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం చిప్పల యాదగిరి, మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎల్లేష్, తెలంగాణ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి తాడెం కృష్ణ, తెలంగాణ మాల మహానాడు జిల్లా ప్రచార కార్యదర్శి జక్కుల రాజు, బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, బిజెపి దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గజ్వేల్ రామచంద్రం, దౌల్తాబాద్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బందారు దేవేందర్, రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, రాయపోల్ ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు లక్ష్మణ్, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేదాంత మౌర్య, కళాకారులు సూరంపల్లి శేఖర్, బొల్లం రాజేష్, ప్రవీణ్, ఎల్లం, యాదగిరి, డోలక్ యాదగిరి, దళిత బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న బీజేపీ

మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నదని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆరోపించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డితో కలిసి ఆయన శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అభాసుపాలు చేస్తూ విచ్ఛిన్నకర రాజకీయాలకు తెరలేపిందన్నారు. కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్ గాంధీని పై అనర్హత వేటు వేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన జూడో యాత్ర విజయవంతం కావడంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గడగడలాడుతుందన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి భారతదేశాన్ని అనేక విధాలుగా అభివద్ధి చేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కిందన్నారు. 2014 నుంచి ఈ ఎనిమిది, తొమ్మిది ఏండ్లలో జరుగుతున్న పరిపాలన చూస్తుంటే రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి ఎలాంటి గౌరవం లేకుండా పోతున్నదన్నారు. కులాలు, మతాల పేరుతో విచ్ఛిన్నకరంగా పరిపాలన కొనసాగుతున్నదన్నారు. ఆనాడు స్వతంత్ర సమరంలో మహాత్మా గాంధీ చేసిన దండియాత్ర, అనంతరం చేసిన అస్పృశ్యత నివారణ యాత్ర.. నేడు జరిగిన జోడోయాత్ర ప్రజలను చైతన్యపరచిందన్నారు. రాహుల్ గాంధీకి కోర్టు 30 రోజుల సమయం ఇచ్చినప్పటికీ.. పార్లమెంట్ సెక్రటరీ నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. మరోపక్క గ్యాస్ ధరలు డీజిల్, పెట్రోల్ ధరలు నిత్యవసర సరుకుల ధరలు పెంచి దేశంలోని 75శాతం పైగా ప్రజలపై భారం మోపుతూ.. 10 లక్షల కోట్లు కార్పొరేట్లకు మాఫీ చేశారన్నారు. ప్రజల పక్షాన ప్రజాస్వామ్య పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. అంతకు ముందు ఆయన్ను పార్టీ కార్యకర్తలు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మునిపల్లి సత్యనారాయణ కూన సంతోష్, బుచ్చి రాములు, జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీలను కలసిన మేకల కనకయ్య

నవతెలంగాణ-మర్కుక్






ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, నవీన్ ప్రమాణస్వీకారం అనంతరం బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్యముదిరాజ్ పుష్పగుచం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కె.కొండల్ రావు , వ్యాపారవేత్త ఇనకొండ చంద్రరెడ్డి, దేవేందర్ రెడ్డి, వర్గల్ మండల పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, దామరకుంట మాజీ సర్పంచ్ వెంకటేష్యం, కొట్టాల మహేష్ తదితరులున్నారు.

అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్ శిక్షణకు ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువకులకు నిర్మాణరంగానికి సంబంధించిన కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు మెప్మ పీడి గీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మాణ రంగానికి సంబంధించి మూడు నెలల పాటు అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ వృత్తిలో శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. 18 నుంచి 33 ఏండ్లలోపు వయస్కులు, పదో తరగతి ఆపై విద్యార్హతలు కలిగిన వారు అర్హులన్నారు. శిక్షణ సమయంలో యూనిఫామ్, షూ, హెల్మెట్, స్టేషనరీ ఉచితంగా ఇస్తారన్నారు. శిక్షణ అనంతరం న్యాక్ ఎన్ఎసి సర్టిఫికెట్ ఇస్తారని, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగం చూపి స్తారని ఆ ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందుటకు ఆసక్తి,అర్హత గల అభ్యర్థులు తమ విద్యార్హతలు, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోల తో సంగారెడ్డిలోని ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్, హాస్టల్ బిల్డింగ్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, (న్యాక్) కార్యాలయంలో నేరుగా గాని, 9676141583, 9949751056 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని ఆమె సూచించారు. ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శనివారం 01 ఏప్రిల్ 2023



నిరుపేదలకు అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-జహీరాబాద్



ఆపదలో ఉన్న నిరుపేదలకు తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటున్నదని ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. జహీరాబాద్ మండలంలోని దిడిగి గ్రామానికి చెందిన కులకర్ణి ఆదర్శ్‌కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.60,000 మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును క్యాంపు కార్యాలయంలో లబ్దిదారుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబి, రాము తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజులు (ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. యం.రమణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజ లు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించాలన్నారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా మీరా కుమారి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

భారత సామాజిక దార్శనికుడు, స్వతంత్ర భారతదేశంలోనే కాక, బ్రిటిష్ ఇండియాలో సైతం ఏకైక రాజకీయ దురంధరుడు, మాజీ ఉప ప్రధాని డా.బాబుజగ్జీవన్ రాం రాజకీయ వారసురాలు, మాజీ స్పీకర్ మీరా కుమారి 78వ జన్మదినోత్సవాలు ఢిల్లీలోని డా.బాబు జగ్జీవన్ విద్యా భవన్‌లో శుక్రవారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జహీరాబాద్ మాజీ ఇంచార్జ్ అబ్రహాం మాదిగ ఆధ్వర్యంలో నాయకులు చిరంజీవి, జె.నర్సిములు, కాశీంపూర్ ఉల్లాస్, ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ్, బండి సంజయ్‌లను కలిసిన మేఘనా రెడ్డి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



బీజేపీ సంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌లను బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.మేఘనా రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

అంగన్వాడీలను బలోపేతం చేయాలి



నవతెలంగాణ-మునిపల్లి

గ్రామాల్లోని బాలింతలు, గర్భిణీలు, చిన్నపిల్లలకు పోషకాహార విషయంలో అవగాహన కల్పించి అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ సూచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంగన్వాడి కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అంజనీదేవి, అంగన్వాడి సూపర్వైజర్ చండీశ్వరి ఆయా గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీలో ఉత్తమ గ్రేడ్లు సాధించాలి

నవతెలంగాణ-జోగిపేట



ఈనెల మూడో తేదీ నుంచి జరగనున్న ఎస్ఎస్‌సీ(పదో తరగతి) పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ గ్రేడ్లు సాధించాలని డాకూర్ గ్రామ సర్పంచ్ కళాలి పూజా రమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వెన్నెల యువజన సంఘం, సర్పంచ్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఎస్ఎస్సి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రతిష్ఠలు తీసుకు రావాలని విద్యార్థులకు సూచించారు.10 జీపీఏ పాయింట్లు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అక్సానిపల్లి పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీటీసీ ప్రమీల, ఉప సర్పంచ్ అజయ్, కార్యదర్శి వినీత్, వార్డు మెంబర్లు శ్రీనివాస్ రెడ్డి, కమలమ్మ, మోహన్, ఎస్ఎంసీ చైర్మెన్ పద్మారావు, హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు మాధవి, చందర్, గ్రామ పెద్దలు శేక్ రెడ్డి, నాగభూషణం, సుగ్రీవులు, అన్వర్ పాల్గొన్నారు.

సరైన పోషణతోనే పిల్లల ఎదుగుదల



నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని కుప్పానగర్‌తో పాటు వివిధ గ్రామాలల్లో అంగన్ వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ్ కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. కిశోర బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పించారు. బాల బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు పెట్టి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్ఎం హాజీ బేగం సి ఆర్ పి షఫీయోద్దీన్, ఉపాధ్యాయుడు ఎలమంద, అంగన్ వాడి టీచర్ కవిత,శకుంతల, ఆశా కార్యకర్తలు సునీత,పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పట్నం మాణిక్యం

నవతెలంగాణ-సదాశివపేట



మండలంలోని నందికంది గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవంలో పట్నం మాణిక్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఆయనకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అంతనరం పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయలను ఆలయానికి విరాళంగా అందజేశారు. కేజీ ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరీ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, ఆత్మకూరు నగేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్రేమానందం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పుల్కల్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షురాలు చైతన్య విజయ భాస్కర్‌రెడ్డి చేతులమీదుగా సీసీరోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న దన్నారు. ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడంలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా తాము పని చేస్తున్నా మన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ తమ నాయకుడు కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మాచర్ల విజయ కుమార్, పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, గ్రామ అధ్యక్షులు లోకేష్, ఉపాధ్యక్షులు దుర్గయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అబిక్, పిఎసిఎస్ డైరెక్టర్ మహేష్ బాబు, నాయకులు లస్కరి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుల్లో సత్వర న్యాయం జరిపించాలి

- సకాలంలో చార్జ్ షీట్ దాఖలు చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ రమణ కుమార్, అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతి పై డివిజన్ల వారీగా సమీక్షించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్ షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని హితవు పలికారు.బాధితులకు ప్రభుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందే విధంగా చూడాలన్నారు. పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని క్రమం తప్పకుండా మూడు నెలలకు ఒక సారి నిర్వహించాలని, తద్వారా సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అందిస్తున్న వివిధ ఆర్థిక మద్దతు పథకాలను వినియోగించుకునేలా, అదే విధంగా ఆయా పథకాలలో లబ్ది పొందిన లబ్దిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా అవగాహన కల్పించాలని విజిలెన్స్ కమిటీ సభ్యులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి 2022-23 సంవత్సరం 28 కేసులలో బాధితులకు రూ.43.50 లక్షలు మంజూరు చేసి చెల్లించినట్లు తెలిపారు. కమిటీ సభ్యులు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని, క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురా వాలన్నారు. ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించేలా చూడాలని రెవెన్యూ డివిజనల్ అధికారులకు సూచించారు. ఎస్పీ రమణకుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పని సరిగా పూర్తి న్యాయం జరిపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేసుల దర్యాప్తు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా అన్ని విధాలా సహకరించాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో లాంగ్ పెండింగ్ కేసులు ఏవీ లేవన్నారు. 2020, 2021 సంవత్సరాలకు సంబంధించి ఒక్కటి చొప్పున,2022 కు 18, 2023 సంవత్సరానికి సంబంధించి 13 మొత్తం 33 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

ఆందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాలు లైంగికదాడులు తగ్గుముఖం పట్టాయన్నారు. గతంలో దూషించడం, దూరం పెట్టడం, రెండు గ్లాసుల పద్ధతి ఉండేదని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి సంఘటనలు పూర్తిగా తగ్గాయన్నారు. సమాజంలో దళితుల్లో చైతన్యం వచ్చిందని, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరింత చైతన్య పరచాలని కోరారు. నిజమైన బాధితుడికి న్యాయం జరగాలన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తు ఒదన్నారు. అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని కితాబు నిచ్చారు. దళితబంధు పథకంలో లబ్ది దారులు తీసుకున్న యూనిట్లతో అభివృద్ధి చెందుతున్నది, లేనిది పరిశీలించాలన్నారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఇంచార్జి అధికారి జగదీష్, డిఎస్పీలు, ఆర్డీవోలు, డీటీ డబ్ల్యూఓ ఫిరంగి, కలెక్టరేట్ సూపరింటెండెంట్, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కె.ఇమ్మయ్య, బి.రామకృష్ణ, పి.దుర్గాప్రసాద్, ఎం.చంద్రశేఖర్, రాథోడ్ నరసింహులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్నపూర్ణ, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న చింతా ప్రభాకర్ తనయుడు

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని నందికంది గ్రామంలో గల పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో, వెంకటాపూర్ గ్రామంలో సీతారాముల కళ్యాణం ఉత్సవంలో రాష్ట్ర హాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ కుమారుడు యువ నాయకులు చింత సాయినాథ్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కల్యాణోత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మండల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని వేడుకున్నట్టు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ తరఫున ఆయన్ను ఘనంగా శాలువతో సత్కరించారు. ఆయన వెంట సదాశివపేట పట్టణ మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపాల్, సుదర్శన్ రెడ్డి, నరేష్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, ఎంపీటీసీ సునీత సుధాకర్, మాజీ ఎంపీటీసీ పేట శ్రీనివాస్, ఉప సర్పంచ్ సునీల్, విజయ భాస్కర్‌రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, వర్కల రాజు, రాము, వీరేశం, బాబుజి, నగేష్, రాజు, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-కల్హేర్



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామాల్లో గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. నూతన నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ దుర్మార్గాలు రోజురోజుకూ శృతి మించుతున్నాయని.. వాటిని ఎక్కడికక్కడ ఎండగట్టాలన్నారు. 70 ఏండ్ల కాలంలో బీజేపీ, కాంగ్రెస్‌లే అధికారంలో ఉన్నాయని ఆనాడు వాళ్ల మన రాష్ట్రానికి చేసిందేమీలేదన్నారు. కానీ నేడు పాదయాత్రలో పేరుతో ప్రజల్ని మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి.. నేడు దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. ఒంటరి మహిళలకు రూ.2016, వికలాంగులకు రూ.3016 పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అంతే కాకుండా రైతు బీమా, రైతు బంధు, మిషన్ కాకతీయ, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు, దళిత బంధు. వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నేరుగా ప్రజలకు అందేలా చేరవేశా రన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి చేస్తూ అగ్రగామిగా నిలిపినట్టు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల్లో కార్యకర్తల మధ్య ఏవైనా విభేదాలు ఉంటే మండల స్థాయి నాయకుల సమక్షంలో పరిష్కరించు కోవాలని.. లేని యెడల తమను సంప్రదిస్తే సమస్యలను పరిష్కరిస్తానన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభి వృద్ధిని ఎత్తిచూపే ఇతర పార్టీ నాయకులకు గట్టిగా ఎదిరి ంచి బుద్ధి చెప్పాలని.. మీడియా సోషల్ మీడియాలో వచ్చే కథనాలకు వెంటనే స్పందించి దీటైన సమాధానం ఇవ్వాల న్నారు. కార్యకర్తలు విభేదాలన్నీ విస్మరించి పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, ఎంపీపీలు గుర్రపు సుశీల, వైస్ ఎంపీపీలు నారాయణరెడ్డి, సాయిరెడ్డి, ఆత్మ చైర్మెన్ మండలాధ్యక్షుడు రామ్ సింగ్, కోఆప్షన్ సభ్యులు అలీ, రైతుబంధు అధ్యక్షుడు దుర్గారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్‌లు సంగారెడ్డి, కృష్ణ గౌడ్, వెంకటేష్, మాణిక్య రెడ్డి, డిసిజిబి చైర్మన్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీతంలో జాతీయ సాంకేతిక పోటీలు

- విజేతలకు లక్ష రూపాయల నగదు పురస్కారం, ప్రశంసా పత్రాలు

నవతెలంగాణ -పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 5-6 తేదీలలో 'టెక్వినాక్స్' పేరిట రెండ్రోజుల జాతీయ స్థాయి సాంకేతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు అధ్యాపక సమన్వయకర్త డాక్టర్ ప్రశాంత్ ఆర్.ముదిమెల తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'ఐఓటీ హ్యాకథాన్', 'రిమోట్ కంట్రోల్ కార్ రేస్'లను నిర్వహిస్తున్నట్టు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. హ్యాకథాన్ జిజ్ఞాస ఉన్న ప్రతిభావంతులను ఒకచోట చేర్చి, వారి ఆలోచనలను ఇతరులతో పంచుకోవడం, కొత్తవారితో పరిచయాలు ఏర్పరచుకోవడం, ఒకరి నుంచి మరొకరు నేర్చుకోవడానికి వీలుగా ఈ వేదికను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. 30 గంటల నిడివితో సాగే ఈ ఉత్కంఠభరిత కార్యక్రమంలో సమస్య గుర్తింపు, దానిని పరిష్కరించే కోడ్ రాయడం, ఆచరణీయమైన, సరళీకృత పరిష్కారాలను రూపొంది ంచడం జరుగుతుందన్నారు. ఇందులో పాల్గొనే వారు, ఒక్కో బృందంలో ఒకటి నుంచి నలుగురు సభ్యులుండాలని, వారికి ఐదు సమస్యలనిస్తామని, అందులో ఒకదానిని పరి ష్కరించాలన్నారు. విజేతలకు రూ.50 వేలు, ద్వితీయ విజేతకు రూ.25 వేల నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రాలను ఇస్తామని డాక్టర్ ప్రశాంత్ తెలియజేశారు. 'రిమోట్ కంట్రోల్ (ఆర్.సీ) కార్ రేసింగ్' అనేది ఒక ఆహ్లాద, ఉత్తేజకరమైన కార్యక్రమమని, ఇందులో పాల్గొనేవారు ఇతర ఆటగాళ్లతో పోటీపడేందుకు రిమోట్ నియంత్రిత కార్లతో, అవరోధాలతో కూడిన ట్రాక్‌లో కార్లను నడపాల్సి ఉంటుందన్నారు.వైర్‌లెస్ కార్లను బ్యాటరీతో నడపాలని, తక్కువ సమయంలో పోటీని పూర్తిచేసిన వారిని విజేతలు ప్రకటించి, రూ.15 వేలు, రూ.10 వేల నగదు పురస్కారంతో పా టు ప్రశంసా పత్రాలను అందజేస్తామని తెలిపారు. ఆయా పోటీల నిబంధనలు, పేర్ల నమోదు, వసతి తదితర వివరాల కోసం విద్యార్థి సమన్వయకర్తలు మోహన్ సిద్దేశ్వర్ (9000 2726 32), సాకేత్ (6301602726) లనుసంప్రదించాలని, లేదా toieeehyd@gitam.inకు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయి మార్కులు

నవతెలంగాణ-సదాశివపేట



పదో తరగతి విద్యార్థులకు విద్యతోనే విలువలు పెరుగుతాయని.. కష్టపడి, ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయి మార్కులు సాధిస్తారని గ్రంథాలయ చైర్మెన్ నరహరిరెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని రవీంద్ర మోడల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియంలో, అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాకమిటీ చైర్మెన్ మధునాల నర్సిం లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాల్లో ముఖ్య అతిథిగా నరహరిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు పరీక్షలు అయ్యే 12 రోజులపాటు సెల్‌ఫోన్, టీవీలు వంటి చెడు వ్యసనాలను పక్కన పెట్టి ఏకాగ్రతతో చదుకోవాలన్నారు. అప్పుడే మంచి మార్కులు సాధిసారన్నారు. అలాగే తెలుగు భాషను బతికించుక వాలన్నారు. అనంతరం 'రవీంద్రుని కవణంలో విరిసిన కవిత కుసుమాలు' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్ల గౌడ్, ఎంపీడీవో పూజ, ప్రధానోపాధ్యాయుడు లింబాజీ, రిటైర్డ్ ఉపాధ్యాయులు బోడపల్లి రవి, ఉపాధ్యాయులు శంకర్రావు, డాక్టర్ పూర్ణకృష్ణ తెలుగు పండితులు తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

తహసీల్‌లో అధికారుల ఇష్టారాజ్యం?



- మధ్యాహ్నం తర్వాత కానరాని యంత్రాంగం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

వట్‌పల్లి తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయ పాలన పాటించకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలు దాటిన తర్వాత కార్యాలయంలో వీఆర్ఏలు తప్పా.. బాధ్యత గల ఉద్యోగులు ఒక్కరు కూడా విధినిర్వహణలో ఉండకపోవడమే ఇందుకు నిదర్శనమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తునారు. తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరతతో సకాలంలో పనులు కాక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అలాంటిది ఉన్న అధికారులు కూడా ఇలా సమయ పాలన పాటించకపోవడంతో రోజులు కొద్ది కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొన్నదని వాపోతున్నారు. మధ్యాహ్నం తర్వాత కార్యాలయానికి వచ్చిన వారు.. అధికారులు లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగి వెళ్తున్నారన్నారు. ఉదయం కనిపించిన డిప్యూటీ తాసిల్దార్, కంప్యూటర్ ఆపరేటర్ కూడా మధ్యాహ్నం లేకపోవడంతో కార్యాలయ తీరుపై ప్రజలు అసహనం వ్యక్తపరుస్తున్నారు. ఇటీవలే ఇక్కడ సీనియర్ అసిస్టెంట్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాధ్యతలను చేపట్టారు. అయితే ఆయన ఎప్పుడు కార్యాలయానికి వస్తున్నారో.. ఎప్పుడు వెళ్తున్నారో అర్థంకాని దుస్థితి నెలకొన్నదని ప్రజలు మండపడుతున్నారు. వారంలో ఫస్ట్ రోజు.. లాస్ట్ రోజు డుమ్మాలు కొట్టడం సిబ్బందికి అలవాటైందని ఆరోపిస్తున్నారు. సిబ్బంది వైఖరిలో మార్పు రాకుంటే ప్రజా సమస్యలకు పరిష్కారం ఎక్కడ లభిస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మజ్దూర్-కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలి



ఐడిఏబొల్లారం



కొండాపూర్

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలందరూ తిరగబడాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం బొల్లారంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ.. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఢిల్లీలో లక్షలాది మందితో ఏప్రిల్ 5న మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్మికులు, కర్షకులు కలిసి ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. మోడీ విధానాలపై ప్రజలు తిరగబడాలి.. పోరాడాలి అప్పుడే దేశానికి భవిష్యత్తు అని అన్నారు. బీజేపీ మతోన్మాదాన్ని దేశవ్యాప్తంగా విస్తృతంగా పెంచుతుందని, మతం వేరు ఉన్మాదం వేరు అన్నారు. మతోన్మాదంపై, కార్పోరేట్ విధానాలపై పోరాడుదాం అని అన్నారు. ఈ ర్యాలీలో పిపిఎల్, మున్సిపల్, టీఐడీసీ నాయకులు, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు, భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, సురేందర్ రెడ్డి, ముత్యాలు, మధుసూదన్ రెడ్డి, నరేష్,సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

కొండాపూర్ : కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కొండాపూర్ మండ లంలోని మారేపల్లి, గంగారం, గారెకుర్తి, గ్రామాల్లో శుక్రవారం కరపత్రం పంచుతూ, గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ.. కార్మికులను, రైతులను దోపిడీ చేస్తూ అదానీ, అంబానీ వంటి కుబేరులకు 'అమృతకాల్' భరోసా కల్పించేందుకు మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం పూనుకున్నదన్నారు. అన్ని నిత్యావసరాల ధరలు-బియ్యం, గోధుమలు, పప్పులు, పాలు, పెరుగు, కూరగాయలు మొదలైనవి పెరుగుతున్నాయని అన్నారు. నిరుద్యోగం అత్యధిక స్థాయిలో ఉందన్నారు. కనీస వేతనాలు, 8 గంటల పని దినం మరియు చట్టబద్ధంగా ఉపాధి హామీనిచ్చే ఎంజీఎన్ఆర్ఈజీఎస్ వంటి ప్రాజెక్టులను నీరుగార్చుతున్నదన్నారు. ఢిల్లీలో జరిగే మజ్దూర్- కిసాన్ సంఘర్ష్ ర్యాలీలో కార్మికులు, రైతులు ,వ్యవసాయ కూలీలతో పాటు అన్ని తరగతుల ప్రజలు భాగస్వా ములు కావాలన్నారు. సీఐటీయూ నాయకులు మండల కన్వీనర్ బాబు రావు, రాజయ్య, వెంకయ్య, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, అశోక్, భ్రమరాంబ, సుశీల, వాణి, శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు.

జిన్నారం : చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు జిన్నారం మండల పరిధిలోని ఖాజీపల్లి పారిశ్రామికవాడలో శుక్రవారం బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న లక్షలాది జన సమూహంతో మహదర్నా కార్యక్రమాన్ని ఢిల్లీలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. కార్మికులు, కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పై దాడి విషయమై పరస్పర విమర్శలు



- దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి
- ఓబీసీ సంఘం నాయకులు డిమాండ్
- కార్పొరేటరే దురుసుగా ప్రవర్తించాడు : పట్లోళ్ల మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో గురువారం స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పూజలో పాల్గొంటుండగా.. ఆలయ కమిటీ చైర్మెన్ మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులు కార్పొరేటర్‌పై మూకుమ్మడి దాడికి పాల్పడ్డారని.. ఇది సరికాదని బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాండు, నాయకులు రాజు కోటి తదితరులు అన్నారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో శుక్రవారం యాదవ సంఘం, బీసీ సంఘం, ఎస్సీ, ఎస్టీ సంఘాల వారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతీయేడు లాగానే ఈసారి కూడా సీతారాముల కళ్యాణం పూజలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో పూజల్లో పాల్గొంటుండగా.. అది గిట్టని మనోహర్‌రెడ్డి అనుచరులు భక్తులందరి ముందు కార్పొరేటర్ పై అనుచితంగా దాడి చేయడం అమానుషమన్నారు. ఒక బీసి బిడ్డ కార్పొరేటర్ స్థాయిలో పూజలు నిర్వహించడం మింగుడు పడని వారు ఇంతటి దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. బీసీ సంఘం తరఫున, యాదవ సంఘం, ఎస్సీ ఎస్టీ సంఘాల తరఫున కార్పొరేటర్ పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని లేని పక్షంలో పరిణా మాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపిటిసి ప్రభాకర్ యాదవ్, అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ఐలేష్ యాదవ్, రామచంద్రాపురం మండల కురుమ సంఘం అధ్యక్షులు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటరే దురుసుగా ప్రవర్తించాడు..

కాగా తనపై కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ అమానుష వ్యాఖ్యలు చేయడమే గాక దాడికి కూడా పాల్పడ్డాడని పటాన్‌చెరు పట్టణం శ్రీ కోదండరామ ఆలయ కమిటీ అధ్యక్షులు పట్లోళ్ల మనోహర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను గడిచిన 8 ఏండ్లకు పైగా ఆలయ కమిటీ అధ్యక్షులుగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారన్నారు. నాటి నుంచి తన కర్తవ్యాన్ని భక్తిశ్రద్ధలతో భక్తుల నిర్వర్తిస్తున్నానన్నారు. ఇప్పటి వరకు సుమారు కోటి రూపాయలకు పైగా తన సొంత డబ్బులను ఖర్చుచేసి దేవాలయ అభివృద్ధికి కృషి చేశానన్నారు. అందులో భాగంగా చిలుకూరు బాలాజీ ఆలయ వేద పండితులుతో రామ మందిరంలో రాముల వారి సంకీర్తనలు ఆలపిస్తున్న తరుణంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ వేదపండితులపై దురుసు ప్రవర్తించి.. మైకు లాక్కుని వారిని గెంటివేశాడని విమర్శించారు. ఈ క్రమంలో తాను నచ్చజెప్పుతుండగా.. తనపై కూడా దుర్భషలాడారన్నారు. భక్తులు ఎంతగానో వారించినప్పటికీ వినిపించుకోకుండా తనపై దురుసుగా ప్రవర్తించాడని.. దీంతో గుడి నుంచి తాను ఇంటికి వెళ్లిపోయానన్నారు. కాని భక్తుల మనోభావాలు, పటాన్ చెరు పట్టణ ప్రజలకు ఇతర సంకేతాలు వెళ్తాయని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎవ్వరికి చెప్పుకోకుండా ఎటువంటి ఫిర్యాదులు చేయకుండా ఉన్నానన్నారు. కార్పొరేటర్ ఉదయం గుడిలో చేసిన అవమానమే కాక రాత్రి తన కుమారుల ఇంటిపై రాళ్ల దాడులు చేయించడం తీవ్ర మనోవేదానికి గురిచేసిందన్నారు. ఇది కార్పొరేటర్ ప్రణాళికే అని ప్రజల భావిస్తున్నారన్నారు. రామాలయం ఆస్తులను, దేవాలయ భూములను నా ప్రాణం ఉన్నంత వరకు అమ్మనీయనని ఆయన తెగేసి చెప్పారు. ఈ కార్యక్రమంలో అతని కుమారుడు ధీరజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
మెదక్
శనివారం 01 ఏప్రిల్ 2023

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను చెల్లించాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రూ.2,000లు వెంటనే చెల్లించాలని జిల్లా విద్యా కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మి పతి రాజుకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలను పెంచుతున్నట్లుగా జీఓ విడుదల అయినప్పటికీ, ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. బడ్జెట్ వచ్చినప్పటికీ మండలాల్లో ఎంఈవో అధికారులు నిర్లక్షం వలన సకాలంలో బిల్లులు, జీతాలు అందడం లేదన్నారు. జీతాలు, బిల్లులు బకాయి ఉన్నాయన్నారు. 22 సంవత్సరాల క్రితం ఇచ్చిన వంట పాత్రలు పాడై పోయాయన్నారు. అన్ని స్కూళ్ళలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు యాదమ్మ పద్మ, భూదమ్మ నవనీత, మీన తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం నర్సాపూర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు. పంబల్ల బిక్షపతి, నాగేష్, హబీబ్ ఖాన్, ఆంజనేయులు గౌడ్ , శివకుమార్, పంబల్ల రామచందర్, అమర్ సింగ్‌లు కౌడిపల్లి వెళ్లి ఎమ్మెల్యే మదన్ రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

సంగారెడ్డి తరలిన బీజేపీ మండల నాయకులు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

సంగారెడ్డిలో నూతనంగా నిర్మించిన భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవానికి శుక్రవారం పెద్ద శంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ ఆధ్వర్యంలో పలు వాహనాలలో మండల బీజేపీ నాయకులు సంగారెడ్డికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌లు. పలువురు రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతున్నారని ఆయన వివరించారు. పేట మండల బీజేపీ నాయకులు బండల శ్రావణ్, మంగలి కృష్ణ , సంగమేశ్వర్, సాయిలు, విశ్వనాథం, బుగుడాల కృష్ణ, రాజమౌళి, సాయిలు, సురేష్, అనిల్ కుమార్ ఆయా గ్రామాల నుంచి అధిక సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు తరలి వెళ్లారు.

విద్యార్థులు పరీక్ష యుద్ధానికి సిద్ధం కావాలి



నవతెలంగాణ-మెదక్ డెస్క్

పదవ తరగతి పరీక్ష యుద్ధానికి విద్యార్థులు సిద్ధం కావాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. దేవయ్య నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ ఏప్రిల్ మూడో తేదీ నుంచి జరిగే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మంచి పేరు తీసుకురావాలని, అమూల్యమైన సమయాన్ని వృధా చేసుకోకుండా, చదువు మీద దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్ర రెడ్డి, పద్మ, వెంకటలక్ష్మి, మంజులత, కృష్ణవేణి, విజయ, శివరాములు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో పోషక పక్వాడపై అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో ఈ నెల 20 నుంచి 31వ తేది వరకు వరకు పోషణ్ పక్వాడ ప్రోగాములు జరిగాయని అంగన్వాడీ టీచర్ మంగమ్మ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రైమరీ స్కూల్లో కిషోరబాలికలకు చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుష్మ రమ, అంగన్వాడి ఆయాలు,గర్భిణీ స్త్రీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హాల్ టికెట్స్ పంపిణీ



నవతెలంగాణ-మెదక్ డెస్క్

చేగుంట మండలం మక్క రాజుపేట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్థానిక సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ శుక్రవారం హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఏప్రిల్ మూడో తేదీ నుంచి జరిగే వార్షిక పరీక్షలకు స్థానిక ఎంపీటీసీ బండి కవిత విశ్వేశ్వర్‌లు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ నాయకుడు బుచ్చిరెడ్డి, వార్డ్ మెంబర్ బోయిని సత్తయ్య, కోఆప్షన్ మెంబర్ సురేష్‌రెడ్డి, పంభాల పెంటయ్య పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో కాడెద్దు మృతి



నవతెలంగాణ-మెదక్ డెస్క్

చేగుంట మండలం మక్క రాజుపేట గ్రామానికి చెందిన రైతు కాశ బోయిన మల్లేశ్‌కు చెందిన కాడెద్దు శుక్రవారం కరెంట్ షాక్ తో మృతి చెందింది. మల్లేష్ తనకాడెద్దు చనిపోవడంతో కన్నీరు పెట్టుకున్నాడు, తన వ్యవసాయ పనులకు ఎంతగానో ఉపయోగపడిందని, తన చేతి విరిగినట్లు అయిందని రోధించారు. స్థానిక సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని రైతు మల్లేష్‌కు మనోధైర్యం చెప్పి ఓదార్చారు.

పారదర్శకంగా దరణి పోర్టల్

అడ్వకెట్ జనరల్ బండ శివానంద నంద ప్రసాద్



నవతెలంగాణ-మర్కుక్

రైతుల భూసమస్యలకు చెక్ పెట్టేందుకే ప్రభుత్వం దరణి పోర్టల్‌ను తీసుకోచ్చిందని తెలంగాణ అడ్వకేట్ జనరల్ (ఎ.జి)బండ శివానంద ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన స్వంత పనిపై మర్కుక్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా రైతులకు రిజిస్ట్రేషన్లు సులభతరంగా అవుతున్నాయన్నారు. మధ్యవర్తుల అవసరం లేకుండా.. లంచాలు ఇచ్చుకునే పరిస్థితి లేకుండా ఈ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. అత్యాధునిక సాంకేతికతతో అభివృద్ధి చేసిన ధరణి పోర్టల్ అందుబాటులోకి తెచ్చారన్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత గతంలో ఎప్పుడూ లేని విధంగా దేశంలో మరెక్కడా కూడా లేనంతగా పారదర్శకంగా ఒకేసారి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ జరిగే విధానం అమలవుతోంది. గతంలో రిజిస్ట్రేషన్ అయిన తర్వాత మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకోవడం, మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ, వీఆర్వో చుట్టూ తిరగాల్సిన పరిస్థితికి ధరణి పోర్టల్‌కు చెక్ పెట్టేసిందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అక్కడి జరిగిపోగా, వారం పది రోజుల్లో నేరుగా ఇంటికే పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బాగ్యరేఖ, ఆర్ఐ హరిశ్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, దీలిప్, తదితరులున్నారు.

కంటి వెలుగు శిబిరాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-మెదక్ రూరల్

మెదక్ మండలం తిమ్మానగర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శిబిరంలో ప్రతి రోజు ఎంతమందికి కంటి పరీక్షలు చేస్తున్నారు, రీడింగ్ అద్దాలు, ప్రిస్క్రిప్షన్ అద్దాల పంపిణీపై కలెక్టర్ ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ. అంధత్వ నివారణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని వైద్యులకు సూచించారు. జిల్లాలో ఇంతవరకు 281 గ్రామ పంచాయతీలు, 48 వార్డుల్లో శిబిరాలు పూర్తి చేశామని, ప్రస్తుతం 28 గ్రామాలు, 4 వార్డులలో కొనసాగుతున్నదన్నారు. గామంలో 18 ఏళ్ళు పైబడిన వారందరు కంటి పరీక్షలు చేసుకునేలా ఎఎన్ఎంలు, ఆయా వర్కర్లు అవగాహన కలిగించాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించి జెర్మినేషన్ జరిగేలా చూడాలని, అవెన్యూ ప్లాంటేషన్‌కు అనుగుణంగా మొక్కలు పెంచాలని, మొక్కలు



ఎండిపోకుండా నీరందించాలన్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీరామ్, డాక్టర్ నవీన్, సర్పంచ్ లక్ష్మి ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలను విద్యార్థులు పసిగట్టాలి

బాలికలకు అవగాహన కల్పించిన షిటీం బృందం

నవతెలంగాణ-మెదక్ డెస్క్

సైబర్ కాంగ్రెస్ ఉమెన్స్ సేఫ్టీ తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొల్చారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షిటీం బృందం అధికారి విజయ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా చురుకైన విద్యార్థులను ఎంపిక చేసి వారిని సైబర్ అంబాసిడర్లుగా నియమించి వారి ద్వారా సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు బాలికల రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా డయల్ 100, సైబర్ నేరం జరిగితే వెంటనే లేదా 24 గంటలలోపు జాతీయ సైబర్ హెల్ప్ నెంబర్ 1930, చిల్డ్రన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కు ఫోన్ చేసేలా విద్యార్థులకు సూచించామన్నారు. అలాగే నేరాల నుంచి ప్రజలను రక్షించడానికి 2021 జూన్ మాసంలో సైబర్ కాంగ్రెస్ ఉమెన్స్ సేఫ్టీ తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండో విడతలో భాగంగా మెదక్ జిల్లాలో 67 ప్రభుత్వ



పాఠశాలలను కలిపి 268 మంది సైబర్ అంబాసిడర్లుగా తయారు చేయడానికి విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో ఒక ఉపాధ్యాయున్ని మానిటర్ చేయడానికి నియమించి ఆన్లైన్ ద్వారా స్టేషన్ల వారీగా సైబర్ నేరాల గురించి పూర్తి అవగాహన కల్పించి, తద్వారా తోటి విద్యార్థులకు, తల్లిదండ్రులకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది సౌందర్య, దత్తు, ఆంజనేయులు, ఇంచార్జి హెచ్ఎం జరీనా సుల్తానా, ఉపాధ్యాయులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

అగ్గితెగులు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి





నవతెలంగాణ-మెదక్ డెస్క్

వాతావరణ పరిస్థితుల్లో వరి పంటలో ఎక్కువ అగ్గి తెగుళ్ల వస్తున్నాయని, రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ అన్నారు. చేగుంట మండలంలోని మక్కరాజుపేట గ్రామంలో శుక్రవారం రైతుల వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు రావడానికి అవకాశం ఉన్నదన్నారు. ఈ తెగులు ఆశించిన ఆకులపై నూలి కండే ఆకారంలో ఉండే తుప్పు రంగు మచ్చలు ఏర్పడి ఇవి క్రమేపీ పెద్దగా అయి ఆకులు కాలినట్లు కనబడుతాయన్నారు. ఈ దశలో దీనిని నివారించ కుంటే ఈనిక దశలో మెడపైన నల్లని మచ్చలు ఏర్పడి కంకులలోకి పోషకాలు అందకపోవడం వలన మెడలు విరిగి వ్రేలాడుతుంటాయన్నారు. గింజలు తాలుగా మారుతాయన్నారు. దీని నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాధవి, రైతులు యాదయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ డెస్క్

వరిలో అగ్గి తెగులు, మెడ విరుపు, గోధుమ రంగు మచ్చల నివారణకు ట్రైసైక్లోజోల్, ప్రొపికోనజోల్ 1.5 ఎంఎల్ మందును 1 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి అన్నారు. శుక్రవారం కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలోని రైతుల వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకులపై ఉన్న అగ్గి తెగులు మచ్చలు క్రమేపి మొక్కల కణువులకు సోకడం వలన ముదురు గోధుమ లేదా నల్లని మచ్చలు ఏర్పడి కుళ్లిపోతాయని తెలిపారు. అదేవిధంగా ఈనిక దశలో మెడపైన నల్లని మచ్చలు ఏర్పడి కంకులలోకి పోషకాలు అందకపోవడం వలన మెడలు విరిగి వేలాడి పోయి గింజలు తాలుగా మారుతాయన్నారు. ఇందుకు నివారణ ట్రైసైక్లోజోల్, మాంకోజెబ్ 2.5 గ్రాం, లీటర్ నీటిలో కలిపి 10 నుంచి 15 రోజులకు ఒక్కసారి పిచికారీ చేయాలని సూచించారు. అధికంగా ఉన్నట్లైతే ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 2 శాతం, టెబుకోనజోల్ 50 శాతం, 80 గ్రాం నీరు, పికాక్సీస్ట్రోబిన్ 6.78 శాతం, ట్రైసైక్లోజోల్ 20.33శాతం, 400 ఎంఎల్ 1 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఏవో వెంట రైతులు ఉన్నారు.



నవతెలంగాణ-వెల్దుర్తి

యాసంగి సీజన్లో వేసిన వరిపైర్లకు అత్యధికంగా అగ్గి తెగులు మోగి పురుగు తెగులు సోకి రైతులు నష్టపోయే అవకాశం ఉంటుందని, అందుకు రైతులు ముందస్తుగా పురుగుమందులు పిచికారి చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. శుక్రవారం మండల పరిధిలో బండ పోసాని పల్లి ఆరెగూడెం మంగళపర్తి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో వరి పొలాలను అధికారులు పరిశీలించారు. ఏఈఓ ఉత్తమ్ కుమార్, వందన, రైతులు పాల్గొన్నారు.

ట్విట్టర్ టిల్లు కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

నవతెలంగాణ-సంగారెడ్డి

ట్విట్టర్ టిల్లు కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా బండి సంజయ్‌కు బోనాలతో ఘన స్వాగతం పలికారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండాని ఆయన ఆవిష్కరించారు అనంతరం ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా వర్చువల్‌గా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ లో 30 లక్షల మంది జీవితాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ఆగం చేసిందని మండిపడ్డారు. ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ప్రధాని మోడీ బ్రోకర్ అని అవాకుల చవాకులు వాగుతున్నావ్, మీ నాన్న పాస్ పోర్ట్ బ్రోకర్ అనే విషయం తెలుసుకోవాలన్నారు. తెలంగాణ కుటుంబ అవినీతి పాలనను తరిమికొట్టే రోజులు వచ్చాయని అన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ వ్యవహారంలో కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి కుటుంబ పాలనను వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. ఈ



కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు నరేందర్ రెడ్డి, నాయకులు కొండాపురం జగన్, నెమలికొండ వేణుమాధవ్, చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వరరావు దేశ్ పాండే, హైకోర్టు న్యాయవాది, దయాకర్ రెడ్డి, డాక్టర్ రాజు గౌడ్, శివరాజ్ పాటిల్, విష్ణువర్ధన్ రెడ్డి, గోదావరి అంజిరెడ్డి, రవిశంకర్, పోచారం రాములు, ఎడ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నస్కల్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-నిజాంపేట్

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ సెక్రెటరీ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ గంగాధర్ మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా అంటరానితనం, కుల వివక్ష, హోటలలో రెండు గ్లాసుల పద్ధతి , దేవాలయాల ప్రవేశంలో ఆటంకాలు ఉన్నా, సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు. గ్రామంలో పౌరులకు ఏవైనా వివక్షలాంటి సమస్యలు ఎదురైనా సంబంధిత అధికారులకు తెలియజేస్తూ చట్టపరమైన , శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పంగ కవిత కార్యదర్శి ప్రేమ లత, ఉప సర్పంచ్ తీగల జ్యోతి, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, కానిస్టేబుల్ అబ్దుల్ రజాక్ , డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ గ్రామస్తులు శ్రీనివాస్, జలంధర్, అశోక్ రాజు, రాజయ్య , మన్నె రాజు, శ్రీనివాస్ బిక్షపతి, పోచయ్య, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు కరువు భత్యం పెరుగుదల

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట మండల కేంద్రంలోని పలు బీడీ కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం జిల్లా ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు మద్దెల మల్లేశం సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికులకు కరువు భత్యం పెరిగిందన్నారు. పెరిగిన కరువు భత్యాన్ని బీడీ కార్మికులకు అందించాలని వారు కోరారు.బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యాన్ని అమలు చేయాలని లేకుంటే కార్మికుల పక్షాన ఆందోళన చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ హాజీ పాషా, శ్రీశైలం, దత్తు, బాపురెడ్డి , లింగం, భద్రయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ

మండలంలోని 10వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాదించాలి
తార అంజిరెడ్డి సేవా సమితి అధ్యక్షుడు తార విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-చిలిపిచెడ్

మండలంలోని జెడ్పీహెచ్ఎస్ లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు తార విష్ణువర్ధన్ రెడ్డి పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. తార అంజిరెడ్డి సేవాసమితి ఆర్థిక సహకారంతో పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తార విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి ప్రతి విద్యార్థికి ఒక మలుపులాంటిదని, శ్రద్ధగా చదివి పరీక్షల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. ఉత్తమ ఫలితాలు తీసుకువచ్చి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తారా విష్ణువర్ధన్ రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రావు, చిట్కుల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ భూమయ్య, నరేందర్ రెడ్డి, కృష్ణమూర్తి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్, జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం ప్రభాకర్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు రాఘవేందర్ ఉపాధ్యాయులు శంకర్రావు, బాలయ్య, స్వప్న సుందరి తదితరులు పాల్గొన్నారు.

చిప్పల్‌తుర్తికి రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి గ్రామపంచాయతీకి రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు లభించింది. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామపంచాయతీ సతత్‌వికాస్ పురస్కార్ అవార్డును శుక్రవారం హైదరాబాదులో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా చిప్పల్ తుర్తి గ్రామ సర్పంచ్ పులిమామిడి శ్యామల లక్ష్మణ్ గౌడ్ అవార్డును అందుకున్నారు. ఈ గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సౌకర్యార్థం అన్ని అభివృద్ధి పనులు జరిగాయి. ఈ సందర్భంగా అన్ని విభాగాల్లో ప్రప్రదమంగా నిలవడం వల్ల చిప్పల్‌తుర్తి గ్రామపంచాయతీకి రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్. పులిమామిడి శ్యామల లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో గ్రామ పంచాయతీకి అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యత పెంచిందన్నారు గ్రామాన్ని మరింత అభివృద్ధిపథంలో నడిపించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత చిప్పల్‌తుర్తి గ్రామ సర్పంచ్ పులిమామిడి శ్యామల లక్ష్మణ్ గౌడ్ వెల్లడించారు.

ఉపాధ్యాయుల సహకారంతో విద్య, వైద్యానికి ముందుంటా : ఎనగండ్ల గ్రామ సర్పంచ్ దామన్న గారి వీరారెడ్డి



నవతెలంగాణ-మెదక్ డెస్క్ : పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది సహకారంతో పాఠశాలలోని విద్యార్థు లకు విద్య, వైద్యానికి ముందుండి పని చేస్తానని ఎనగండ్ల గ్రామ సర్పంచ్ దామన్నగారి వీరారెడ్డి అన్నారు. శుక్రవారం కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ మంజుల కాశీనాథ్, సర్పంచ్ వీరారెడ్డిలు హాజరై మాట్లాడారు. విద్యార్థుల పట్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తన వంతు సహకారంగా కృషి చేస్తానన్నారు. సేవ చేయడానికి పదవులు అక్కర్లేదని పదవి ఉన్నా లేకపోయినా సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుంటానని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరాజు, విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీల పరిశీలన



నవతెలంగాణ-మెదక్ డెస్క్

చేగుంట పట్టణ కేంద్రంలో నిర్మించిన సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీలను స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ శుక్రవారం పాలకవర్గంతో కలిసి పరిశీలించారు. ఇటీవల గాంధీ చౌరస్తా ఎదురుగా ఉన్న గల్లీలో సీసీ రోడ్డును క్వాలిటీ కంట్రోలర్ నాణ్యతను పరిశీలించారు. సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ చేగుంటలో దాదాపుగా సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ మోరీలు, అలాగే సీసీ రోడ్ల మధ్యన ఉన్న కరెంటు స్తంభాలను తొలగిస్తున్నామని, ఇంకా మిగిలిపోయిన చిన్న చిన్న గల్లీలలో కూడా సీసీ రోడ్లు మంజూరు చేసి త్వరలోనే రోడ్లు వేస్తామని గల్లీ వాసులకు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది సహకారంతో నెరవేర్చుకుంటున్నామని వారన్నారు. ఇంకా పట్టణంలో ఎక్కడైనా సమస్యలు ఉంటే తాము గ్రామపంచాయతీలోనే ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్నానని, సమస్యలు తెలపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గల్లి వాసులు,పాల్గొన్నారు.

ఆలయ అటెండర్‌ను తొలగించాలి

ఆలయ ఈవో బాలాజీ

నవ తెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి ఆలయ అటెండర్‌ను విధుల నుంచి తొలగించాలని ఆలయ ఈవో బాలాజీ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం పవర్ సెక్యూరిటీ సొల్యూషన్ మేనేజింగ్ డైరెక్టర్‌కు ఈవో బాలాజీ లేఖ రాశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ఔట్ సోర్సింగ్ విభాగంలో శ్రీనివాస్ అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడన్నారు. కాగా అతనిపై ఆర్థిక పరమైన అభియోగాలు వచ్చినందున అతన్ని వెంటనే విధుల నుంచి తొలగించాలన్నారు. ఆలయంలో పని చేసే వారందరూ ఆలయ నిబంధనలు పాటించాలని, నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే తక్షణమే విధుల నుంచి తొలగించబడునని హెచ్చరించారు.

నవతెలంగాణ
సిద్దిపేట
శనివారం 1 ఏప్రిల్ 2023



పోషకాహారంతో ఎన్నో లాభాలు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

పోషక ఆహారాలు తీసుకోవడం వలన ఎన్నో వ్యాధులకు దూరమై శారీరకంగా దృఢంగా ఉండవచ్చని పొన్నాల సర్పంచ్ రేణుక శ్రీనివాస్ అన్నారు. పోషణ పక్షోత్సవాలలో భాగంగా సిద్దిపేట అర్బన్ మండలం, పొన్నాల అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు కిశోర బాలికలు చిరుధాన్యాలను తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలతో కలిగే లాభాలను ఇతరులకు కూడా వివరించి వాటి ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, ఎంపీటీసీ మమతా యాదగిరి, అంగన్వాడి టీచర్లు సరోజన, విజయ, స్వప్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వరికి అగ్గి తెగులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

- మండల వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

వరికి అగ్గి తెగులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్ అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం రుద్రారం గ్రామంలో వ్యవసాయ పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు రుద్రారం గ్రామ పరిధిలో రైతుల పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు. సందర్శనలో వరిలో అగ్గి తెగులును గుర్తించామన్నారు. రైతులు వెంటనే స్పందించి నత్రజని ఎరువులు వేయడం ఆపి ప్రాథమికంగా ట్రై సైక్లోజోల్ ఫ్లస్ ప్రొఫి కొనజల్ 200 ఎంఎ ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. ఉధృతి ఎక్కువ ఉంటే అజోక్సీస్ట్రోబిన్ ఫ్లస్ డెఫికనోజోల్ 200ఎంఎల్ ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలని సూచించారు. రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ ప్రభాకర్ రావు, రైతులు పాప ఆంజనేయులు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు బాగా రాసి జిల్లాకు పేరు తేవాలి

- కేఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలు బాగా రాసి జిల్లాకు, తాము చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు అన్నారు. ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 253 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 2100 మంది విద్యార్థులకు ప్యాడ్స్, జామెట్రీ బాక్సులు, పెన్నులు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటారని, వారికి తన వంతు సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కొండ రాజ్ కుమార్, ఎజాస్ పటేల్, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ఫౌండేషన్ సభ్యులు యూసుఫ్, ఖదీర్, ఎల్లారెడ్డి, రమాకాంత్, వెంకట్, శ్రవణ్ రెడ్డి, రమేష్, కిరణ్, మహేందర్, గిరి, వెంకట్, రాజు, చిరు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

ఏప్రిల్ 3 నుంచి జరగబోయే పదో తరగతి వార్షిక పరీక్షలకు అవసరమయ్యే పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు అందజేసినట్లు 10 వ వార్డు కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య తెలిపారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు సొంత డబ్బులను ఖర్చు చేసి పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్‌లను అందజేశారు. లచ్చపేట స్కూల్ ఖ్యాతిని మరింత పెంచేలా విధ్యార్థులు బాగా చదివి 10/10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయురాలు పి.ప్రవీణ, ఎస్ఎంసి చైర్మన్ పోచయ్య.ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి



నవతెలంగాణ-మద్దూరు

విద్యార్థులు చదువులో రాణించాలని ఎంపీటీసీ చేట్కూరి కల్యాణి కమలాకర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా చేర్యాల మండలంలోని అర్జున పట్ల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించి పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్, మాజీ సర్పంచ్ గంగాధర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- డీఆర్ఓ లక్ష్మి కిరణ్



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

జిల్లాలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని డీఆర్ఓ లక్ష్మీ కిరణ్ అధికారులకు సూచించారు. శుక్రవారం కొండపాక సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ గదిలో జిల్లాలోని వివిధ దళిత సంఘాల నాయకులతో ఏప్రిల్-5న బాబు జగ్జీవన్ రావు, ఏప్రిల్-14 న డా.' బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో నిర్వర్తించే కార్యక్రమాలపై జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి కవిత తో కలిసి డిఆర్ఓ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ భరత జాతికి ఎనలేని సేవలు అందించిన బాబు జగ్జీవన్ రావు, డా. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరపాలని మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మహోన్నతమైన వ్యక్తుల జయంతి ఉత్సవాలలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల పాత్ర అత్యంత ముఖ్యమైనవి. ఇలాంటి గొప్ప వ్యక్తుల జీవితాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.

ప్రయాణికులు రోడ్ నియమ నిబంధనలు పాటించాలి

- ఎస్ఐ కరుణాకర్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

ప్రయాణికులు రోడ్ నియమ నిబంధనలు పాటించాలని ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవా రం పోలీసు స్టేషన్ సమీపంలో ప్రయాణీకులకు నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం సరి కాదన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. చాలా మంది మద్యం సేవించి, హెల్మెంట్ దరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల బారిన పడి మృతి చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రాంరెడ్డి, పోలీసు సిబ్బంది రఘుపతి, యాదగిరి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పరిక్షా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వో న్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం శానగొండ శ్రావణ్ తన తండ్రి శానగొండ భాస్కర చారీ జ్ఞాపకార్థం పరిక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఎంఈఓ పావని, ఉపాద్యాయులు రాజ గోపాల చారీ,స్థానికుడు రొడ్డ మల్లేశం,పాఠశాల బోజన సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

5న కార్మిక, కర్షక సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయండి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో





నవతెలంగాణ-చేర్యాల

నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిలభారత రైతు సంఘం, సీఐటీయూ, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా ఏప్రిల్ 5న దేశ రాజధాని ఢిల్లీ నగరంలో చేపట్టిన కార్మిక, కర్షక సంఘర్షన ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో శుక్రవారం చలో ఢిల్లీ కార్మిక కర్షక సంఘర్షణ ర్యాలీ విశిష్టత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ బీజేపీ నరేంద్ర మోడీ అడుగడుగునా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని, వంట గ్యాస్, పెట్రోలు, డీజిల్, వంట నూనెల వస్తువుల ధరల నన్నింటిని విపరీతంగా పెంచుతూ ప్రజల పై మోయలేని భారాలు మోపుతున్నారని విమర్శించారు. ప్రైవేటీకరణ పేరుతో దేశ సంపదను బడా కార్పొరేట్ గుత్తా సంస్థలకు కారు చౌకగా అప్పగిస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు విద్యా, వైద్యం ఉపాధినీ, నిత్యవసర సేవలను దూరం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని, కార్మిక చట్టాలను కార్పొరేటు సంస్థలకు అనుకూలంగా మార్చి కార్మికుల హక్కులకు భంగం కల్పిస్తున్నారని తెలిపారు.దేశంలో మతసామరస్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని అమలు జరపాలని, మతసామరస్యాన్ని పాటించకుండా ప్రజలపై దాడులు చేస్తూ మైనార్టీ ప్రజల ను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులు సమ్మె చేయకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఈ నిరంకుశ బీజేపీ ప్రభుత్వ విధానాలపై పోరాడేందుకు దేశంలో లౌకికత్వాన్ని కాపాడుకునేందుకు పేద మధ్యతరగతి ప్రజల హక్కులపై జరిగే దాడిని నివారించేందుకై సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక, కర్షక సంఘర్షణ ర్యాలీని ఏప్రిల్ 5న ఢిల్లీలో నిర్వహించబోతున్నామని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలు, రైతులు, కార్మిక వర్గ ప్రజలంతా ఢిల్లీలో ఏప్రిల్ 5న జరిగే సంఘర్షణ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో రేపాక కుమార్, గుండ్ర రవీందర్, అల్లిబిల్లి కిషన్, పడమటి కొమ్ము భాస్కర్, గూడెపు సిద్దయ్య చేర్యాల బాలయ్య, లలిత, పద్మ, ఎమెలియ, కిష్టవ్వ, స్వరూప పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలి ఘనపూర్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాన్ని ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే మద్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన మండల సదస్సులు ఆమె మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీలో ఏప్రిల్ 5న సంఘర్ష ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నా అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ లను అమలు నిర్ణయించడం సరైన కాదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం కార్మికులు మెడికల్ అండ్ హెల్త్ డిపార్మెంట్లో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఐకెపిఓఏలు అతి తక్కువ జీతం తో పని చేస్తున్నారన్నారు. ఎక్కువ పని ఎక్కువ శ్రమదోపిడీ చేస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు స్వచ్ఛభారత్ పేరుతో డబ్బులు ఖర్చు పెట్టే కన్నా రోజువారీగా పనిచేస్తున్న సఫాయి, గ్రామ పంచాయితీ కార్మికులకు బడ్జెట్ కేటాయించకపోవడంతో అన్యాయానికి గురవుతున్నా రన్నారు. ఒక కార్మికుడు బతకాలంటే నెలకు 26 వేల రూపాయలు ఉండాలని కాగ్ నివేదిక చెప్పిందన్నారు. పిఎఫ్,ఈఎస్ఐ ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దుచేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజల పార్టీ



నవతెలంగాణ-జగదేవపూర్

పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు సిద్ధిపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి తూంకుంట అంక్షరెడ్డి మండల పరిధిలోని బిజీ వెంకటాపూర్ గ్రామంలో గురువారం హత్ సే హత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం అన్నారు. కాంగ్రెస్ నాయకులు మొక్కవోని దీక్షతో పనిచేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే వృద్ధులకు ఎంతో ప్రేమ అని తెలిపారు. నేటి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఒక చేత ఇస్తూ రెండు చేతులతో దోచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నెల రోజుల్లో కోట మైసమ్మ రోడ్డు పనులు పూర్తి చేస్తాం



- ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి

నవ తెలంగాణ-గజ్వేల్

నెల రోజుల్లో స్థానిక ఢిల్లీ వాళ్ల హోటల్ నుంచి కోట మైసమ్మ వరకు నెల రోజుల్లో పనులు పూర్తి చేస్తామని ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కోట మైసమ్మ రోడ్డులో ఇండ్ల తొలగింపును కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్, కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్ర పార్క్ నుంచి ఢిల్లీ వాళ్ల హోటల్ వరకు ఇప్పటికే రోడ్డు పూర్తయిందన్నారు. అక్కడి నుంచి కోట మైసమ్మ దేవాలయం వరకు రోడ్డు పనులు పూర్తయితే రోడ్డు సుందరీకరణంగా మారుతుందన్నారు. రోడ్డులో ఇల్లు కోల్పోయే వారికి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఇప్పటికే చాలామందికి డబుల్ బెడ్ రూమ్ అందించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక దృష్టితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఇంద్ర పార్క్ కోట మైసమ్మ రోడ్డు సీఎం కేసీఆర్ రైల్వే లైన్‌కు అనుసంధానం చేయాలని గతంలోనే చెప్పడంతో రోడ్డు విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు రోడ్డు విస్తరణకు సహకరించాలన్నారు. రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన తర్వాతనే మిగతా వారికి ఇస్తామని ఆయన అన్నారు.

నిర్వాసితులకు ఓపెన్ ప్లాట్ల డాక్యుమెంట్ పంపిణీ.



నవతెలంగాణ-తొగుట

నిర్వాసితులకు ఓపెన్ ప్లాట్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లను పంపిణీ చేశారు. శుక్రవా రం మండలంలోని మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో రాంపూర్ గ్రామం ముంపునకు గురైన విషయం తెలిసిందే. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్ అండ్ ఆర్ కాలనీ సంగాపూర్ గ్రామ పరిధిలో రాంపూర్ నిర్వాసితులకు ఓపెన్ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్‌లను అందజేశారు. ఇందులో అవక తవకలు జరిగాయని, అందరికి సమాన న్యాయం చేయాలని యువకులు కొద్దిసేపు వాటిని అడ్డుకున్నారు. ఏఎస్ఐ రాంరెడ్డి జోక్యం చేసుకొని సద్దిచెప్పి డాక్యుమెంట్ పత్రాలు సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు. లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. అనంతరం గ్రామస్థులకు డాక్యుమెంట్ పత్రాలు ఆర్ఐ అశోక్ రాజు, రెవిన్యూ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు.

పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ











నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని పాలమాకుల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం నంగునూరుకు చెందిన భూలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, ఉపాధ్యాయుడు శనిగరం కనకయ్య సహకారంతో పరీక్ష సామగ్రిని నంగునూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాగుల సారయ్య, రాజగోపాల్ పేట ఎస్ఐ ఎల్. రాజు గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు చేసిన సహాయాన్ని మరువకుండా పరీక్షలలో బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. ప్రభాకర్ రావు, సర్పంచ్ వంగ కుమార్, ఎంపీటీసీ ఏటి తులసి పరమేశ్వర్, ఎస్ఎంసి చైర్మన్ ఏటి కవిత, భూలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు అంజనీ ప్రసాద్, ఉపాధ్యాయులు ఎర్ర పార్థసారథి, రమణారెడ్డి ,సంజీవ్ శ్రీనివాసులు, మహబూబ్ అలీ, కోదండరామ శర్మ సిఆర్పీ అశోక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంగునూరు మండలంలోని నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాళ్ల లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు తాళ్ల శ్రీనివాస్ సహకారంతో 70 మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, హాల్ టికెట్ కవర్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎం.డి. అజీజ్ పాషా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మీ భవిష్యత్తుకు 10వ తరగతి పునాది వంటిదన్నారు. జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తలు ఎదగాలని దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు.దాత ఇదే గ్రామానికి చెందిన తాళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మీరు కూడా భవిష్యత్తులో సహాయం చేసేస్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందిరి యాదగిరి క్రియేటివ్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లింగ శ్రీనివాస్, కత్తుల లక్ష్మారెడ్డి, ఎస్ఎంసీ ఛైర్మెన్ వెంకటేశ్వర రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్ లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ఆయిల్ పామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి సహకారంతో ప్యాడ్స్, పెన్నులు, స్కేలు, కంపాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అక్కెనపల్లి ఎంపీటీసీ బెదురు తిరుపతి, సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, మోడల్ స్కూల్ చైర్మన్ బత్తుల తిరుపతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు లద్నూరు ఎంపీ పిఎస్ ప్రధానోపాధ్యాయుడు పోకల రవీందర్ పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొగుళ్ళ నరసింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పోకల రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని పదవ తరగతి పరీక్షలలో 10/10 సాధించాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం లక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదటి సేవా కార్యక్రమం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. మర్కంటి కనకయ్య తల్లి పేరు మీద ఏర్పాటు చేసిన లక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదటి సేవా కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య మాట్లాడుతూ సేవ చేయడంలో తృప్తి ఉంటుందని మానవ సేవే మాధవ సేవ అని సమాజ సేవ చేయడం కోసం లక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజానికి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షతో మొదటి ప్రయత్నం గా విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు,పెన్సిల్స్ అందజేశారు. విద్యార్థులు శ్రద్ధతో పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు కీలక మలుపు అని విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని తల్లితండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అర్చన శివకుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఎల్లేశం, 16 వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాకని బిక్షపతి, 3 వ వార్డ్ అధ్యక్షులు శ్రీ రామ్ మల్లేశం,నాయకులు అర్ధం మహేష్, రాజిబాబు, శ్రీనివాస్, బాబు,విద్యార్థిని విద్యార్థులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నాయకులుగా ఎదగాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

జాతీయ సేవా పథకం వాలంటీర్లు నాయకులుగా ఎదగాలని బూరుగుపల్లి సర్పంచ్ ఒంటేరు విజయ వర్ధన్ రెడ్డి అన్నారు. గత వారం రోజులుగా బూరుగుపల్లి గ్రామంలో బాలుర విద్యా సౌధంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్. ఎస్.ఎస్. మొదటి యూనిట్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్. ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వాలంటీర్ల సమావేశంలో మాట్లాడుతూ పుస్తకాలు కేవలం ఇరవై శాతం మాత్రమే విద్యను నేర్పిస్తాయని మిగిలిన భాగం సమాజమే నేర్పిస్తుందన్నారు. జీవిత సంఘర్షణలను నేర్చుకోవడానికి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాలు ఎంతో తోడ్పడుతాయన్నారు. మనమంతా కల్సి కులాలు, మతాలు లేని సమ సమాజాన్ని నిర్మించాలని వాలంటీర్లకు సూచించారు. బూరుగు పల్లిలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినందుకు కళాశాలను ఆయన అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు బూరుగుపల్లి గ్రామస్తులతో మమేకమై శిబిరాన్ని ముగించడం వారి అంకిత భావాన్ని తెలుపుతుందన్నారు. అంతకు ముందు ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. విజయ భాస్కర్ రెడ్డి వారం రోజుల ప్రత్యేక శిబిరం నివేదికను సమర్పించారు. వారం రోజుల శిబిరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో పచ్చదనం, పరిశుభ్రత, ప్రతిరోజు ఉదయం సామాజిక స్పృహ కలిగించేలా ర్యాలీ తీశారన్నారు. ఇంకుడు గుంతల తవ్వకాలు, పల్లె ప్రకృతివనం, నర్సరీలలో క్లీన్ అండ్ గ్రీన్, పాఠశాల గోడలకు స్ఫూర్తినిచ్చే నినాదాలు, బొమ్మల చిత్రీకరణ, గ్రామ సచివాలయానికి వెల్ల వేయడం, కిటికీలు, తలుపులకు రంగుల వేయడం, లాంటి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. గ్రామంలోని వీధుల శుభ్రత, క్యాన్సర్‌పై అవగాహన సదస్సు, గ్రామ సర్వే మజీద్ క్లీనింగ్, వాటర్ ట్యాంక్ క్లీనింగ్ బ్లీచింగ్, యోగా, ధ్యానం, ప్రాణాయామాలపై అవగాహన సదస్సు, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు. పోషక విలువలపై, ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ వారం రోజుల శిబిరంలో సుమారు మూడు లక్షల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అనంతరం ఉత్తమ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్ర గౌడ్, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్, సీనియర్ అధ్యాపకులు డా.ఎస్. రమేష్ బాబు, డా వెల్దండి శ్రీధర్, డా. కవిత, మార్కండేయ, లావణ్య విద్యార్థులు అనిల్, సాయికుమార్, వినయ్, అంబరాజు, గ్రామ యువకులు, వాలంటీర్లు, పాల్గొన్నారు.



డీహెచ్ పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శిగా రూపేశ్



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్ పీఎస్) జిల్లా సహాయ కార్యదర్శిగా బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన బోనగిరి రూపేశ్ శుక్రవారం నియామకమయ్యారు. తనపై నమ్మకంతో జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి,జిల్లా కార్యదర్శి మంద పవన్, గడప మల్లేశంకు రూపేశ్ కృతజ్ఞతలు తెలిపారు. దళితులపై జరుగుతున్న దాడులు, వివక్ష,చట్టబద్దమైన హక్కుల పరిరక్షణకు శాయశక్తుల పోరాటం చేస్తానని రూపేశ్ తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అడ్వకేట్ సాలోమొన్ ఎన్నికైన సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆయన్ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పాండురంగరెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి మోహన్, నాయకులు మిథున్ రాజ్, ఇజ్రాయేల్ బాబీ, సత్యం ముదిరాజ్, మూర్తుజా, మంగలి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడికి మాజీ ఎంపీ పరామర్శ



నవతెలంగాణ-న్యాల్కల్

మండలంలోని బసంత్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బి.శ్రీనివాస్ రెడ్డి తండ్రి పెంటారెడ్డి ఇటీవలే మృతి చెందాడు. కాగా శ్రీనివాస్‌రెడ్డిని మాజీ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ శుక్రవారం పరామర్శించారు. పెంటారెడ్డి మృతి బాధాకం´మని సంతాపం వ్యక్తం చేశారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్ రెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్య స్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెటల్ కుంట తిరుపతి రెడ్డి , రాజిరెడ్డి , సుభాష్ , బసంత్ పూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చీకోటి ప్రవీణ్‌పై కేసు నమోదు చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

శ్రీరామ నవమి సందర్భంగా ముస్లింలపై రెచ్చగొట్టే ప్రకటన చేసిన చీకటి ప్రవీణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఐఎం నియోజకవర్గ ఇన్చార్జి మహమ్మద్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జహీరాబాద్‌లోని ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ప్రతినిధి బృందం జహీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్‌ను లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రాత్రి జహీరాబాద్‌లో శ్రీరామ్‌నవమి సందర్భంగా హైదరాబాద్, జహీరాబాద్ ముస్లింలపై చీకోటి ప్రవీణ్ అనే వ్యక్తి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడన్నారు. ముస్లింల హృదయాలను గాయ పరిచిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీనియర్ నాయకుడు మ్హిహిఉద్దీన్ ఘౌరి, ఆమెర్ బిన్ అబ్దుల్లా షోయెబ్, ఇలియాజ్, తసపుర్, షఫి, ముహమ్మద్ అజీమ్, ముహమ్మద్ షరీఫ్, ముహమ్మద్ సమీర్, ముహమ్మద్ ఫయాజ్, ముహమ్మద్ రఫీక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో సీసీకెమెరాలు ఏర్పాటు





నవతెలంగాణ-మెదక్‌డెస్క్

న్యాల్‌కల్ మండలంలోని ముంగి గ్రామానికి చెందిన సయ్యద్ షకీల్ రూ.60వేల తన సొంత ఖర్చుతో ముంగి చౌరస్తాలో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ.. నేరాలు, దొంగతనాల అదుపు కోసం తనవంతుగా సీసీ కెమె రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మండల ప్రజల కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాగా త్వరలోనే సీసీ కెమెరాలను ప్రారంభిస్తామన్నారు.

కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపు తప్పి.. వ్యక్తి మృతి



నవతెలంగాణ-గుమ్మడిదల

బైక్‌పై వెళ్తుండగా కుక్క అడ్డురావడంతో అదుపు తప్పి కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన గుమ్మడిదల మండలంలోని దోమడుగు ప్రధాన రహదారిపై జరిగింది. ఎస్సై విజయ్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లిలోని హనుమాన్ నగర్‌కు చెందిన వుంద్యాల గోవర్ధన్‌రెడ్డి(48) శుక్రవారం ఉదయం అందాజ 06:30 గంటల సమయంలో టీఎస్08జీపీ5779 అనే నెంబర్ గల ద్విచక్ర వాహనంపై నీలవతి అనే మహిళతో కలిసి గుమ్మడిదల నుంచి హైదరాబాద్ వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో దోమడుగు గ్రామ శివారులోని మిల్క్ సెంటర్ వద్దకు రాగానే బైక్‌కు ఒక్కసారిగా కుక్క అడ్డువచ్చింది. దానిని తప్పించే ప్రయత్నంలో వారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న రోలింగ్‌ను ఢీకొట్టారు. దీంతో గోవర్ధన్ రెడ్డి తలకు, ఎడమ చేయికి బలమైన రక్త గాయం అయి అక్కడికక్కడే మరణించాడు. నీలవతికి గాయాలయ్యాయి. మృతుని కుమారుడు వుంద్యాల సాయి వర్ధన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీలసులు తెలిపారు. మృతుదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

'బుదేరా' విద్యార్థినికి కరాటేలో స్వర్ణ, రజత పథకాలు



నవతెలంగాణ-మునిపల్లి

మండలం బుదేరా వద్ద గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ కాలేజి లో తృతీయ సంవత్సరం చదువుతున్న నిహారిక కరాటేలో స్వర్ణ, రజత పతకాలు సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ అరిఫా తహసీన్ ఆరా తెలిపారు. గతనెల 29, 30వ తేదీల్లో గోవాలో జరిగిన మూడో ఆసియా అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్‌లో కట విభాగంలో స్వర్ణ పతకం, కుమితి విభాగంలో రజత పతకాలు సాధించినట్టు ఆమె పేర్కొన్నారు.

ఆహారం ఆరోగ్యం పై శ్రద్ధ చూపండి



నవతెలంగాణ-జిన్నారం

నేటి సమాజంలో ప్రతీ ఒక్కరు ఆహారం ఆరోగ్యంపై తప్పనిసరిగా శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌనీ రవీందర్‌గౌడ్ అన్నారు. జిన్నారం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జిన్నారం మండలం ఐసిడిఎస్ పోషణ పక్షోత్సవాలను ఆయన స్థానిక సర్పంచ్ అంతిరెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో రాములుతో కలిసి ప్రారంభించారు. గర్భిణీలకు కిశోర బాలికలకు సంబంధించిన ఆహార పోషణ పక్షం మేళా కార్యక్రమాన్ని అత్యద్భుతంగా ఏర్పాటు చేశారంటూ ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఎంపీపీ, ఎంపీడీవోలు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు కిశోర బాలికలకు కావాల్సిన పోషణ ఆహార అలవాట్ల గురించి ఇలాంటి అవగాహన నిర్వహించడం పట్ల ఐసిడిఎస్ విభాగాన్ని ప్రశంసించారు. కిషోర్ బాలికలు గర్భిణీలకు సంబంధించిన ఆహార పోషణ తదితర అంశాలపై అంగన్వాడీలు సంబంధిత విభాగం అధికార బృందం మెరుగైన పాత్రను పోషిస్తున్నారన్నారు. క్రింది స్థాయిలో ఆహార పోషక పక్షోత్సవాలను అందరూ సమిష్టిగా విజయవంతం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు రవీందర్ గౌడ్, జిన్నారం గ్రామపంచాయతీ సర్పంచ్ అంతి రెడ్డి గారు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ కోర బోయిన లావణ్య నరేష్, ఎంపీడీవో రాములు, సిడిపిఓ చంద్రకళ, మండల సూపర్వైజర్ మీరాబాయి,అంగన్వాడీ టీచర్లు సుజాత రాధిక నాగమణి నిర్మల బృందం పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కల్హేర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిర్గాపూర్ మండల ఎంపీపీ అధ్యక్షులు జార మహిపాల్‌రెడ్డి అన్నారు. సిర్గాపూర్ మండలంలోని బొక్కస్‌గావ్ గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని రిబ్బెన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్ష నిర్వహించ విధానాన్ని పరిశీలించి.. మొదట కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించిన వారికి ఎంపీపీ చేతుల మీదుగా కళ్ళ అద్దాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ.. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నదన్నారు. ఈ క్రమంలోనే గ్రామీణ ప్రాంతాల్లో అంధత్వ నిర్మూలనకు కంటివెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.సర్పంచ్ విజయ్, ఉప సర్పంచ్, క్యాంపు మెడికల్ ఆఫీసర్ అరవింద్, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, పీహెచ్ఎన్ నిర్మల, హెచ్ఏ రాంచందర్, ఆర్థమా టిస్ట్ సరిత, ఏఎన్ఎంలు కృష్ణవేణి, స్వరూప, కళావతి, పీహె చ్‌సి డిఈఓ మీనా, క్యాంపు డీఈఓ ప్రవీణ్, ఆశా కార్యకర్తలు లక్ష్మి, కళావతి, స్వప్న, అంగన్వాడి కార్యకర్త సంగీత పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ పై అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-జోగిపేట

స్వచ్ఛ మార్షల్ మార్చ్‌లో భాగంగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్.తిరుపతి ఆదేశాల మేరకు శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన ర్యాలీని సానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ కార్యాలయం నుంచి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు స్వచ్ఛ మార్షల్ మార్చ్ ర్యాలీని కొనసాగించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సానిటరీ ఇన్సెక్టర్ వినయ్ మాట్లాడుతూ.. స్వచ్ఛ మాస్టర్ మార్చ్ యొక్క ముఖ్య ఉద్దేశం, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వయం శుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ సానిటేషన్ సిబ్బందులకు సహకరించాలని, రోడ్డుపై చెత వేసినచో జరిమానా తప్పదని, ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మెప్మా కోఆర్డినేటర్ బిక్షపతి, స్వచ్ఛ సర్వేక్షన్ కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ , మెప్మా రిసోర్స్ పర్సన్స్, మహిళా సంఘాల సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట

కంటి వెలుగు కార్యక్రమాన్ని వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అందోల్, జోగిపేట మున్సిపల్ 13 వ వార్డు కౌన్సిలర్ రంగ సురేష్ గుప్తా అన్నారు. శుక్రవారం 13వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాటా డుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకొని, కంటి అద్దాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు రంగా హరి ప్రసాద్ మాజీ అధ్యక్షులు అల్లే మహేష్,, ఉపాధ్యక్షులు అల్లే యాదగిరి, కోశాధికారి గజవాడ రాజు, ఏఎన్ఎం భూమమ్మ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు చదివే భవిష్యత్తు

నవతెలంగాణ-సదాశివపేట

విద్యార్థుల భవిత చదువుతూనే ఆధారపడి ఉందని జరగనున్న పదవ తరగతి పరీక్షలలో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ మహమ్మద్ అలీ అన్నారు. శుక్రవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. సెల్‌ఫోన్లు, టీవీ సినిమాల వంటి దుర్వ్యసనాలకు పక్కన పెట్టి కష్టపడి చదివి పదో తరగతిలలో మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు జి.అనంతరం, టి వినోద్ రెడ్డి, మాణిక్ రెడ్డి నర్సింహారెడ్డి, నిజాముద్దీన్, అయ్యాజుద్దీన్, బలరాం, మమతా భాగ్యలక్ష్మి , సోనా, హరీషాతబాస్సు తదితరులు పాల్గొన్నారు.



పురపాలక సంఘం ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం

నవతెలంగాణ-సదాశివపేట

శ్రీరామ కళామందిరంలో సదాశివపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సీతారామ కళ్యాణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ దంపతులు, రిటైర్డ్ ఆర్ఐ సుధాకర్ దంపతులు ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లోడి జయమ్మ మాట్లా డుతూ.. ప్రతీ ఒక్కరికి అధ్యాత్మిక చింతనతోనే మనశ్శాంతి లభిస్తుందన్నారు. మంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చింతప్రభాకర్ సహాయ సహకారాలతో సదాశివపేట పట్టణాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులను శాలువా పూలదండలతో సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చింతగోపాల్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, చింతసాయి కుమార్, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, ఆకుల సుదర్శన్‌రెడ్డి, ఆలయ భక్త బృందం రమేష్, పూజారులు జి మోహన్రావు, రవీంద్రనాథ్, కృష్ణారావు, మార్తాండరావు తదితరులు పాల్గొన్నారు.



పరీక్షా ప్యాడ్లు అందజేత

నవతెలంగాణ-న్యాల్కల్

మండలంలోని చాల్కి ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కవితా చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ఉచితంగా పరీక్షా ప్యాడ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇటు ప్రభుత్వ పాఠశాలకు, అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మీనా కుమారి, ఉపాధ్యాయులు, వార్డ్ మెంబర్ విశ్వనాథ్, ప్రకాష్, గ్రామ పెద్దలు జీవన్ రెడ్డి, మక్బుల్ పటేల్, అనిల్, చంద్రశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.



అంధత్వ నిర్మూలనకే కంటి వెలుగు

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

గ్రామాల్లో అంధత్వ నిర్మూలనకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మనూరు మండలంలోని బాడల్గాగావ గ్రామ సర్పంచ్ నాగప్ప మాలిపాటిల్ అన్నారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు పథకం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కంటి వెలుగు పథకం పేదలకు ఒక గొప్ప వరం లాంటిన్నారు. కంటి సమ్యలతో బాధపడుతూ వైద్యానికి డబ్బుల్లేక ఇబ్బందులు పడుతున్న వారికి ఇది ఎంతో ఆసరాగా నిలిచిందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, యువ నాయకుడు నాగేందర్రావు, గ్రామ పెద్దలు ముజిబ్ పటేల్, కార్యదర్శి రాజు, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

నిరాశ్రయుల ఆశ్రమంలో నిరుపేదలకు అన్నదానం



నవతెలంగాణ-సిద్దిపేట

పుల్లూరు శోభారాణి-శ్రీనివాస్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి సహకారంతో నిరాశ్రయుల ఆశ్రమంలోని నిరుపేదలకు అన్నదానం, స్టీల్ టిఫిన్లు అందించినట్లు వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ పుల్లూరు శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ ట్రెజరర్ పుల్లూరు శశాంక్, వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, ఆరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, పిఆర్ఓ అయిత శంకర్, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం, పుల్లూరు నాగరాణి, పుల్లూరు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ లో వేలంపాటలు పూర్తి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని వేలం పాటలు శుక్రవారం నిర్వహించారు. కమిషనర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో 2023-24గాను ఈ వేలం పాట నిర్వహించినట్లు ఆయన చెప్పారు. తైబజార్ వేలం రూ 16,85 లక్షలు కాగా రూ.21.51 లక్షలకు కొండల్ అనే వ్యక్తి దక్కించుకున్నారు. పశువుల సంత రూ.13,10 లక్షలు కాగా రూ.14.55 లక్షలకు రాజేష్ అనే వ్యక్తి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివకుమార్, జూనియర్ అసిస్టెంట్, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో అక్షయ, మనస్విని, వర్షినిలకు గోల్డ్ మెడల్స్



నవతెలంగాణ-దుబ్బాక

గోవాలో జరిగిన "3వ ఆసియా అంతర్జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్" పోటీల్లో దుబ్బాక పట్టణానికి చెందిన సుంకోజు అక్షయ, ఎంగారి వర్షిని, సామలేటి మనస్వినిలకు పలు విభాగాల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ వచ్చాయని కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. 5 దేశాల నుంచి వేల సంఖ్యలో విద్యార్థులు పాల్గొనగా దుబ్బాక విద్యార్థులు మనస్విని, అక్షయ, వర్షినిలు పలు విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు. ఈ ముగ్గురు విద్యార్థులు "మలేషియాలో జరిగే కరాటే పోటీలకు" ఎంపికైనట్లు చెప్పారు. వీరిని సినీ నటుడు సుమన్ ప్రత్యేకంగా అభినందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు సహాయ సహకారాలను అందజేస్తే మరిన్ని పథకాలను గెలుచుకుని దేశానికి, ఇటు రాష్ట్రానికి ఖ్యాతిని తెస్తామన్నారు.

కుల నిర్మూలన కోసం కృషి చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ అన్నారు. మండల పరిధిలోని పాత దొమ్మాట గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ దళితుల హక్కులు, చట్టాలు, అంటరానితనం నిర్మూలన, బాల కార్మికుల చట్టాల పైన, ఎస్సీ, ఎస్,టీ అట్రాసిటీ యాక్ట్పై, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముచ్చంతల వినోద, ఏఎస్ఐ నవీన్ కుమార్,గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.రాజు, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రాజయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఓరుగంటి బొట్టు శంకర్పై సినిమా షూటింగ్



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని కమలాయపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఓరుగంటి బొట్టు శంకర్ పై చేర్యాల పట్టణంలో శుక్రవారం షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణ చేశారు. సమాజంలో జరుగుతున్న పలు వివాదాలపై ప్రజల కళ్ళకు కట్టినట్లుగా ఈ సినిమాలో చూపిస్తామన్నారు. సమాజంలో జరుగుతున్న పరిస్థితులపై ఈ సినిమా ముఖ్య ఉద్దేశమని సినిమా దర్శక నిర్మాత, నటుడు బొట్టు శంకర్ తెలిపారు. ఈ సినిమాలో సినిమా దర్శక నిర్మాత, నటుడిగా ఓరుగంటి బొట్టు శంకర్, డైరెక్టర్గా లింగంపల్లి నవీన్, హీరోగా ప్రసాద్, హీరోయిన్గా కీర్తి, కొరియోగ్రాఫర్గా ప్రసాద్, నటి నటులుగా నవీన, కీర్తన, బాబు, వంశీ, హరి, వీర స్వామి, అక్బర్, మనోజ్,రాజు, సుదర్శన్ తదితరులు నటించారు.

సమిష్టి కృషితోనే జాతీయ స్థాయి గుర్తింపు

- బోగ్ "గుర్తింపుతో మరింత బాధ్యత పెరిగింది
- ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖర సిద్ధాంతి



నవతెలంగాణ-వర్గల్

కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ గుర్తింపుతో వర్గల్ క్షేత్రం శిఖరాగ్రానికి చేరుకోగా, సమిష్టి కృషితోనే ఇది సాధ్యపడిందని శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపక చైర్మన్ , బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం వద్ద నిర్వహించిన అభినందన సభలో ఆయన ప్రసంగించారు. అమ్మవారి కృపాకటాక్షాలతో గొప్ప ఆధ్యాత్మిక , ధార్మిక సేవా సంస్థగా ప్రసిద్ధికెక్కిన వర్గల్ ఆలయానికి జాతీయస్థాయి "బోగ్ " గుర్తింపు దక్కడంతో మనపై మరింత బాధ్యత పెరిగిందని స్పష్టం చేశారు . జాతీయస్థాయిలో అందజేస్తున్న ఫుడ్ సేఫ్టీ గుర్తింపు తెలుగు రాష్ట్రాలలోని యాదాద్రి, వర్గల్ క్షేత్రాలకు మాత్రమే దక్కడం మనందరికీ గర్వకారణమన్నారు. దృఢ సంకల్పంతో సాధించనిదంటూ ఏమీ ఉండదని , శ్రీ విద్యాధరి అమ్మవారు ఆలయ సభ్యులకు మరింత శక్తిని , యుక్తిని ఇవ్వాలని ఆకాంక్షించారు. అలాగే క్షేత్రానికి అనుబంధంగా ఉన్న వివిధ కమిటీలు మరింత స్వేచ్ఛాయితంగా సేవలను విస్తృతం చేయాలని, వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర సముదాయాన్ని గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందిద్దామని పేర్కొంటూ , నిస్వార్థంగా సేవలందిస్తున్న ఆలయ కమిటీ సభ్యులపై శ్రీ విద్యాధరి అమ్మవారి సంపూర్ణ కరుణాకటాక్షాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దాచేపల్లి వెంకటకృష్ణ, సత్యనారాయణ, గంగిశెట్టి సుధాకర్ గుప్త, వివిధ కమిటీల బాధ్యులు ఇర్రి మల్లారెడ్డి , రేణిగుంట శ్రీనివాస్ , శ్రీరాం రంగయ్య, నాగిరెడ్డి , ఉప్పల శ్రీనివాస్, ఎన్ బి ప్రభాకర్, టేకులపల్లి బాల్రెడ్డి, వేద పండితులు గుండేశ్వర శర్మ, నాగరాజు శర్మ , రాజశేఖర్ శర్మ ప్రవీణ్ కుమార శర్మ , మేనేజర్ రఘు పవన్ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు మూడు కేంద్రాలు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలో పదోతరగతి పరీక్షల కోసం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి దేశి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంగునూరు మండలంలో పది పాఠశాలల నుండి ఈ విద్యా సంవత్సరానికి (387) మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఈ నెల మూడు నుండి హాజర వుతారని పేర్కొన్నారు. రాజగోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (166), నంగునూ రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (100), అక్కెనపల్లి మాడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో (121) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.నంగునూరు ఉన్నత పాఠశాలలో (70), అంక్షాపూర్ ఉన్నతపాఠశాలలో (16), మగ్దుం పూర్ ఉన్నత పాఠశాలలో (14), గట్ల మల్యాల ఉన్నతపాఠశాలలో (26), బద్ధిపడగ ఉన్నత పాఠశా లలో (16),పాలమాకుల ఉన్నత పాఠశాలలో (14), నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (70), నర్మెట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో (37), రాజగోపాల్పేట ఉన్నత పాఠశాలలో (29), అక్కెనపల్లి మాడల్స్కూల్ (95) మంది ఉన్నారని చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ఫర్నిచర్, తాగునీరు, వసతి విద్యుత్, టాయిలెట్ల సౌకర్యం కల్పించడం జరి గిందన్నారు. 3చీఫ్ సూపరిం టెండెంట్, 3 డిపార్ట్మెంట్ ఆఫీసర్లను, 23 మంది ఇన్విజిలేటర్లను నియమించారని తెలిపారు.

కోహెడలో పోషణ అభియాన్ కార్యక్రమం



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ అభియాన్లో భాగంగా అంగన్వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం విదార్థినిలకు అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు పౌష్టిక ఆహారం పట్ల, చిరుధాన్యాల పట్ల అవగాహన కల్పించారు. అలాగే 11 నుంచి 18 సంవత్సరాల కిశోర బాలికలకు ఐరన్ ఎక్కువగా ఉన్న ఆకుకూరలు పండ్లు, బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్, పాలు లాంటి అహార పదార్థాలను తీసుకున్నట్లయితే రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, వీవోఏలు, పాల్గొన్నారు.

దుబ్బాకలో బీటీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన రూ.20 కోట్లలోంచి (టియుఎఫ్ఐడిసి నిధులు) రూ.4.50 కోట్ల వ్యయంతో పురపాలిక పరిధిలోని 5.5 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి చెప్పారు. శుక్రవారం పురపాలిక కేంద్రంలోని 17 వ వార్డు మెయిన్ రోడ్డులో కొబ్బరికాయ కొట్టి బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. కంకర తేలి ఇబ్బందిగా ఉన్న సిమెంట్ రోడ్లపై నూతన బీటి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. మున్సిపల్ మంత్రి కేటీఆర్,జిల్లా మంత్రి హరీష్ రావు,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ల ప్రత్యేక సహకారంతో దుబ్బాక పురపాలికను అన్నింటా ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని కాంట్రాక్టర్ను హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఏఈ పృథ్వీరాజ్, 17,14 వార్డుల కౌన్సిలర్లు పులి గారి కల్పన ఎల్లం,ఆస యాదగిరి, కోఆప్షన్ సభ్యుడు ఆస స్వామి,పలువురు బిఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పేద విద్యార్థులకు బ్యాగుల అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 30 మంది పేద విద్యార్థులకు సిద్దిపేటకు చెందిన స్వాతి బుక్ డిపో సహకారంతో స్కూల్ బ్యాగులను అందజేసినట్లు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.అనిల్ కుమార్ తెలిపారు. ఇదే పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న చీకోటి చంద్రశేఖర్ ప్రత్యేక కృషితో పేద విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ బృందం,పాఠశాల సిబ్బంది ఉన్నారు.

డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కోసం పోరాటం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మరో మూడు వేల మంది నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం తిరుగుతున్నారు. గత రెండు నెలలుగా ఇదే పరిస్థితి మున్సిపల్ కార్యాలయం వద్ద కనిపిస్తుంది. జాబితాను విడుదల చేసిన తర్వాత కూడా లబ్ధిదారుల ఇల్లు ఇస్తారేమో ఆశతో మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఇల్లు లేని పేదల దృశ్యాలు కనిపించాయి. ఇందులో ఎవరిని కదిలించినా తాము మూడు దశాబ్దాలుగా గజ్వేల్ లోనే అద్దెకు ఉంటున్నామని చెప్పుకొచ్చారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మొత్తం 20 వార్డులు ఉంటాయి. ఒక్కొక్క వార్డులో వంద రెండు వందల మంది అద్దకుంటున్న కుటుంబాలు జీవిస్తున్నాయి. కూలి నాలి చేసుకోవడంతోపాటు తోపుడు బండ్లు మీరు జీవనం గడిపేవారు ఉన్నారు. అదేవిధంగా చెవుల జీవులు తీసుకునేవారు, సీస కమ్మరి వారు చాలావరకు రాలేకపోయాయి. ఇలాంటి కుటుంబాలు డబుల్ బెడ్ రూమ్ కోసం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాయి.

ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్కు ఘనంగా సన్మానం



నవతెలంగాణ- గజ్వేల్

ఇటీవల నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ను శుక్రవారం గజ్వేల్ నేతలు ఘనంగా సన్మానించారు. మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గ్రంధాల సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు చెరుకు చంద్రమోహన్ రెడ్డి, పార్టీ నాయకులు బెండ మధు, కర్ణాకర్ రెడ్డి, రంగారెడ్డి, నూనె కుమార్ యాదవ్, రమేష్ గౌడ్ సన్మానించారు.